ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం, సెప్టెంబర్ 2, 2025


సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 349 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# ముఖ్యమంత్రిగా... 30 ఏళ్ళు

## చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు



హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి

ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం

అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే.

**అమరావతి (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు రిదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్ర ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు ▸▸వివరాలు 2లో

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు

# సంచలన తీర్పు

9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు



**న్యూఢిల్లీ, (నినాదం):** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో ▸▸వివరాలు 2లో

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం



విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత - మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

**కాబూల్:** అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడిరచింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటుబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొ నేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. ▸▸వివరాలు 2లో

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత

చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు



**అమరావతి (నినాదం):** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి ▸▸వివరాలు 2లో

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం

మరోమారు నోరుపారేసుకున్న నవారో




అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ▸▸వివరాలు 2లో

## రాయలసీమ ఇక నుంచి

# రాళ్ల సీమ కాదు

పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం



సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు

అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



**అన్నమయ్య, (నినాదం):** రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ▸▸వివరాలు 2లో

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

ఒకే కారులో పుతిన్‌తోమోడీ ప్రయాణం

తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సదస్సు

పుతిన్ మోడీ పరస్పర ఆలింగనం

**న్యూఢిల్లీ, (నినాదం):** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజ లకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిర త్వం, సుసంపన్నతకు



# ఇంట్లో 'నాన్న'.. పనిలో 'బాస్'

సీఎం చంద్రబాబుకు లోకేశ్ విషెస్



**అమరావతి (నినాదం):** చంద్రబాబు ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల క్రితం చేపట్టిన బాధ్యతలు ఒక మైలురాయి కంటే ఎక్కువ అని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు

కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు

కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని భారీగా ఆస్తులు కూడబెట్టారు

ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది :ఎమ్మెల్సీ కవిత



# వారు కోరినట్లే సిబిఐ విచారణ



నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే

పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దె దించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ ▸▸వివరాలు 2లో

# సిబిఐ విచారణకు భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు - ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

- గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర - మీడియాతో రేవంత్‌పై మండిపాటు

**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట.గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ▸▸వివరాలు 2లో



తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని

# బలపర్చాలి

ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు



## వారు కోరినట్లే సిబిఐ విచారణ

చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటుబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు పేర్కొన్నారు.

### రాయలసీమ ఇక నుంచి

## రాళ్ల సీమ కాదు

అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014–19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెం దుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

### విజినరీ లీడర్

## చంద్రబాబు నాయుడు

కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ–కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ– ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు–, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు–వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

## ఇంట్లో 'నాన్న'.. పనిలో 'బాస్'

హైటెక్ సిటీ నుంచి క్వాంటం వరకూ సీఎంగా ఆయన ప్రయాణం ఒక సజీవ వారసత్వమని కొనియాడారు. బయోటెక్ ఆకాంక్షల నుంచి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థల వరకు ఈ పురోగతే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న నాన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ''ఇంట్లో 'నాన్న', పనిలో 'బాస్' అని పిలుచుకునే అదృష్టం నాకు లభించింది. పాలనకు సాంకేతికతను జోడించి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వరకూ ప్రయాణం సాగింది. సంక్షోభాలను సైతం అవకాశాలుగా మలుచుకుంటూ ముందుకు సాగారు. హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ కొత్త సాంకేతిక గుర్తింపును శక్తిమంతం చేశారు. అమరావతి నిర్మాణం వరకు ఆయన నాయకత్వం ఎన్నో ఆవిష్కరణలకు మైలురాయి. వేగం, జవాబుదారీతనం, మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు, సంస్థలను శక్తిమంతం చేసే వేదికలతో సరికొత్త ఒరవడి సృష్టించారు. చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం, బలహీనుల సాధికారతలో గణనీయమైన పెరుగుదలకు నాంది పలికింది. నదీ జలాల సద్వినియోగం కరవు ప్రాంతాల్లోని ప్రజల జీవితాలను మార్చేసింది. హంద్రీ–నీవా లాంటి కీలకమైన లిఫ్ట్ లింకేజీల ద్వారా కృష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి తీసుకెళ్లి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు అంతటా లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేశారు. గ్రామ చెరువులను స్థిరీకరించి వ్యవసాయాన్ని బలోపేతం చేశారు'' అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ–, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిరదని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ– నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ– రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు–ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు– అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్–రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు– పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్ల్‌టోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు– చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్–రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ–కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

న్యూఢల్లీ,సెప్టెంబర్1(ఆర్ఎన్ఎ): సాధారణంగా పెద్దపెద్ద సదస్సుల్లో దేశాధినేతలు వేర్వేరు కార్ల కాన్వాయ్‌ల్లో వేదికల వద్దకు చేరుకొంటారు. కానీ, తింజియన్‌లోని షాంఘై సహకార సదస్సులో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ఒకే కారులో బయల్దేరి వేదిక వద్దకు చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని ట్విటర్‌లో పంచుకొన్నారు.ఎస్‌సీవో సదస్సు వేదిక వద్ద ప్రొసీడిరగ్స్ ముగిసిన తర్వాత.. అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ– వేదిక వద్దకు చేరుకొన్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న స్నేహబంధానికి ఈ జర్నీ గుర్తుగా నిలిచింది. షాంఘై సహకార సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. దీనిలో ఆయన వాడే ఆరస్ సెనేట్ లిమోసిన్ కూడా ఉంది. దీనికి ప్రత్యేకంగా చైనా డిప్రొ`లొమేటిక్ లైసెన్స్ కేటాయించింది. అమెరికా అధ్యక్షుడు వాడే బీస్ట్‌లా దీనిలో కూడా రష్యా (షశ) అధినేత రక్షణకు చాలా ఫీచర్లను అమర్చారు. ఈ కారు చాలా ఆకర్షణీయంగా రోల్స్ రాయిస్, బెంట్లీ– మోడల్స్‌ను కలిపి తయారుచేసినట్లు అనిపిస్తుంది. అత్యంత విలాసవంతగా ఉన్న ఈ వాహనంలో 4.4లీటర్ వీ8 పెట్రోల్–హైబ్రీడ్ ఇంజిన్ వాడారు. 2018లో పుతిన్ నాలుగోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇది విధుల్లోకి వచ్చింది. ఇది దాదాపు ఏడు టన్నుల బరువు ఉంటుందని సమాచారం. ఇది తూటా, బాంబు దాడులను తట్టుకోగలదు. వీఆర్–10 బాలిస్టిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మెటీరియల్‌తో నిర్మించారు. దీనిలో రసాయన దాడి నుంచి అధ్యక్షుడిని రక్షించేందుకు అన్ని ప్రత్యేక సౌకర్యాలున్నాయి. అదనపు ఆక్సిజన్ అందించేందుకు ఏర్పాట్లు– చేశారు. అగ్ని ప్రమాదాలను నివారించే వ్యవస్థ కూడా దీనిలో ఉంది.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు–చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు– రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ–ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడిరచారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# సిబిఐ విచారణకు భయపడేది లేదు

ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు–కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ–ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ– సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు–న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీ–ఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్ వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీ–ఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ–మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలోని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. పద్నాలుగేళ్ల ఉద్యమంలో, పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు. సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాల–కై–నా, ఎలాంటి త్యాగాల–కై–నా సిద్ధమేనని స్పష్టంచేశారు.

## రష్యా చమురుతో భారత్ వ్యాపారం

వాషింగ్టన్,: ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నిందించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు– వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహ బంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

హైదరాబాద్: ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటె–య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల,పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు– పలువురు ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ– చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్పూర్తితో పనిచేశారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాలన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు–ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడిరచింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు– ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు

అమరావతి: ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30ఏళ్లు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ా నాడు చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు. విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు. నవ్యాంధ్ర సీఎంగా స్వర్ణాంధ్ర నిర్మాణానికి విజన్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అమరావతి, పోలవరం నిర్మాణం.. విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారుణ్ణ అని గొట్టిపాటి పేర్కొన్నారు.

# దశలవారీగా సమస్యల పరిష్కారం

## పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని భవానీపురం విక్టర్ సెక్షన్ కాలనీ వాసులు పలు సమస్యలు అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భవానీపురం విక్టర్ సెక్షన్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. అదేవిధంగా భవానీపురం విక్టర్ సెక్షన్ లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే భవానీపురం విక్టర్ సెక్షన్ కాలనీలో పర్యటించి, పెండింగ్ దశలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రోడ్ల పనులను ప్రారంభిస్తామని, యూజీడీ పైప్ లైన్ లు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు

## ప్రజలే సరైన బుద్ధి చెబుతారు
## బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ పై అవినీతి రంగు పులుమాతూ పీసీ ఘోష్ నివేదికపై సి.బి.ఐ కు కేసును అప్పజెప్పడాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని షాపూర్ నగర్ ఉపోద్ఘాట బిడ్జ్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడు బారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అని కొనియాడారు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏళ్లకేళ్లుగా పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై నివేదిక ఇచ్చిన పీసీ ఘోష్ కమిషన్ అది పీసీ ఘోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ పార్టీ కమిషన్ మాత్రమేనన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ - బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు పన్ని..
# కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారు

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ (ప్రతినిధి, సెప్టెంబర్1 (నినాదం):** కాంగ్రెస్, పార్టీ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై.. కుట్రలు పన్ని.. కెసిఆర్ ను, హరీష్ రావును అప్రతి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నదని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని.. జిల్లా పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి.. గడియారం సెంటర్లో.. రాస్తారోకో నిర్వహించారు.. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుటీల రాజకీయాన్ని ప్రదర్శిస్తున్నదని.. కెసిఆర్ పై కుట్రలు పడిన.. ప్రజల మద్దతుతో తిప్పికొడతామని.. ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వం ప్రజల మద్దతు కోల్పోయిందని, తీవ్ర వ్యతిరేకత ప్రభుత్వంపై ఏర్పడిందని.. దాన్ని మరల్చటానికే.. కాళేశ్వరం గ్రామ ఆడుతుందని అన్నారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా సీబీఐ ని విమర్శించిన,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు అదే సిబిఐ కి కాళేశ్వరం.పై కుట్రపూరితంగా విచారణకు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానించారని,ఈ వ్యవహారం మొత్తం ఒక కుట్రపూరితంగా జరుగుతుందని ప్రజలు దరూ అనుమానిస్తున్నారన్నారు. రాస్తారోకోలో నిర్బంధిస్తున్న.. బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తులపై అందరిని విడిపెట్టారు.బిఆర్ఎస్ పార్టీ.. బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కనగల్ సింగిల్ విండోస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ కె కరీం పాషా, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య,మైనం శ్రీనివాస్ మాజీ జెడ్పీటిసి, తుమ్మల లింగస్వామి, పరిమల యాదయ్య,జాన్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్ మారగోని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి కొండూరు సత్యనారాయణ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి జమాల్ ఖాద్రి నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, వనపర్తి జ్యోతి, , కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ బదుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, పాగాకు గట్టయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, జాన్ రెడ్డి, పంతంగి శ్రీనాథ్, మేక అరవింద రెడ్డి, కన్నెబోయిన నగేష్, దొడ్డి రమేష్ కంకణాల వెంకటరెడ్డి పెరికే యాదయ్య వీరమల్ల భాస్కర్.. విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున, అంబటి ప్రదీప్, తగుళ్ల శ్రీను,వింజమూర్ లక్ష్మణ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం):** జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి సదుపాయము తదితర మౌలిక వసతులు కల్పనలో రాజీ పడకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు గణేష్, మల్లేష్ గౌడ్, విట్టల్ ముదిరాజ్, మల్లాచారి, కె.వి రాజు, మంజుల, సోమయ్య, సాయిలు యాదవ్, హనుమంతు, త్రివేణి, బస్తీవాసులు పాల్గొన్నారు.

# అన్నదానంలో పాల్గొన్న నర్ల సురేష్ విజయ్



**అల్వాల్, సెప్టెంబర్ 1 (నినాదం) :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని డాక్టర్. టిఆర్ఎస్ నాయకులు నార్ల సురేష్ అన్నారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని బుర్రన్న గుడి దగ్గర అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు .సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గహిత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ గణనాథుని పూజలు ఆర్భాటంగా కాకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు. గణేష్ మండపాలలో పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు చేయాలని నేను నా మిత్రుడు విజయ్ కలిసి అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, దప్పు రాజు, శ్రీనివాస్, జితేందర్, వెంకటేష్, దుర్గేష్, అధికసంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ములుగుపల్లి స్కూల్‌లో ఘనంగా పఠనోత్సవం



**మహాముత్తారం, సెప్టెంబర్ 01(నినాదం):** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో పఠణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కైరిక సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ఈ పఠన ఉత్సవం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు నిరంతనం పఠనం చేయడం ద్వారా ఉత్తమ పాఠకులుగా ఎదుగుతారని తెలిపారు ప్రతిరోజు విద్యార్థి కథల పుస్తకాలు వివిధ భాషల్లో చదవడం వల్ల భాషా దోషాలు లేకుండా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జోక్స్ జీకే కథలు సూక్తులు పొడుపు కథలు తదితరాలు చదివి విజ్ఞానవంతులు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ పాఠకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్, పాల్గొన్నారు.

**FEDBANK FINANCIAL SERVICES LTD.** స్వాధీనతా ప్రకటన

నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నెం.71ఎ, పొవై, పాస్‌పోలి, ముంబయి-400087

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **29.04.2025 తేదీతో** గల డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు : **1) మెస్సర్స్ Hustle hut (ది ఫిట్నెస్ ఫ్యాక్టరీ) (రుణగ్రహీత), (2) శ్రీ మిరియాలు అర్జున్ (సహ- రుణగ్రహీత), (3) శ్రీమతి మిరియాలు జీనన్ (సహ- రుణగ్రహీత/ హామీదారు)**లను సదరు నోటీసులో తెలిపిన మొత్తము **రుణ ఖాతా నెం. FEDSRNSTL0480323, తేది: 29.04.2025** నాటికి **రూ.34,62,830.00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే)** అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ + అన్ని వ్యయాలు, చార్జీలు మరియు అనుషంగీక ఖర్చులు మొదలైన వాటితో పాటు సదరు డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు పైన తెలిపిన మొత్తాన్ని నిర్దిష్టమైన కాలవ్యవధిలోగా తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారం వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని **2025 సంవత్సరం, సెప్టెంబర్ 01న లాంఛనప్రాయంగా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(ల), హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఒకవేళ జరిపినట్లయితే ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం **రుణ ఖాతా నెం. FEDSRNSTL0480323, తేది: 29.04.2025** నాటికి **రూ.34,62,830.00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, చార్జీలు, అనుషంగీక ఖర్చులు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)ను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**తనఖా ఆస్తి వివరణ: షెడ్యూల్-1 :** రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ క్రింద అల్వాల్ గ్రామం, ఖానాజీగూడ వద్ద గల సర్వే నెం.లు : **403 & 404లో 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల** విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్‌లో **1300 చ.అ.ల** ఆర్‌సిసి రూఫ్‌తో బిల్టప్ ఏరియా గల **ప్లాట్ నెం.4** భాగముపై నివాస ఇంటి **నెం.1-30-358/1 (పాత ఇం.నెం.30-79/3/4 భాగము)** యావత్తు. సరిహద్దులు : **తూర్పు :** పొరుగువారి ఇల్లు, **పడమర :** ప్లాట్ నెం.4 భాగము, **ఉత్తరం :** ప్లాట్ నెం.5, **దక్షిణం : 25'-0"** వెడల్పు రోడ్.

**తేది : 02.09.2025, ప్రదేశం : మేడ్చల్-మల్కాజిగిరి** సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

UNITY
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన ((స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. ఎరమ్మ డైరీ ఫామ్, 2. భూక్య ఎరమ్మ, 3. భూక్య దయాకర్, 4. భూక్య సుధాకర్ రుణఖాతా నెం.లు : - USFBWARLOAN000005007042 స్వాధీనతా రకం : భౌతిక స్వాధీనతా తేది: 26.08.2025 | డిమాండ్ నోటీసు తేది.11.11.2024, తేది.06.11.2024 నాటికి రూ.8,20,304.36/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై వేల మూడు వందల నాలుగు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |

తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ : వరంగల్ జిల్లా మరియు నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో వరంగల్ జిల్లా, చెన్నారావుపేట్ మండలం, గ్రామ పంచాయతి, వరంగల్ జిల్లా, నర్సంపేట, చెన్నారావుపేట్, ఎల్లాయిగూడెం తండా, చెరువుకొమ్ము రెవెన్యూ గ్రామం ఎల్లాయిగూడెం వద్దగల డోర్ నెం.**6-20/డి** గల, **372.83** చ.అ.ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియాతో **256.66** చ.గ.లు విస్తీర్ణం గల భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం: భూక్యా మంగిలాల్ యొక్క ఖాళీ భూమి, దక్షిణం: భూక్యా హరిలాల్ యొక్క ఇల్లు, తూర్పు: భూక్యా బాలుసింగ్ యొక్క ఇల్లు, పడమర: గ్రామ పంచాయతి రోడ్డు.

తేది: 02.09.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: వరంగల్, తెలంగాణ. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

NEOGROWTH
Lending simplified. Growth amplified.
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059. T: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

వేలం/అమ్మకపు ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)
చరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన
**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద**

SARFAESI చట్టము, 2002లోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారిచే నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల్లోపు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో క్రింద తెలిపిన రుణగ్రహీత విఫలమైనందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) & 9 క్రింద నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటర్" అని పిలువబడును)కు తనఖా పెట్టిన స్థిరాస్తుల వేలం అమ్మకాన్ని నిర్వహించడానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)లోని నిబంధనల ప్రకారం మరియు సెక్షన్ 13 (4)లోని నిబంధనల ప్రకారం మరియు దాని క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకునుచూ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని 09.04.2025న స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీతలు మరియు హామీదారుల అనగా 1. శ్రీ కనకదుర్గ ఎంటర్‌ప్రైజెస్ (దాని యజమానులు/అధీకృత సంతకం ద్వారా యాజమాన్య సంస్థ) 10-4-125/పి/4/1 అల్తాఫ్ మాగర్ బైరామ్‌గుడ చింతలకుంట హైదరాబాద్, హైదరాబాద్ 500074 తెలంగాణ, మొబైల్ నం.: +91-9849523454/Vinnysridhar@gmail.com, 2. వుదుత శ్రీధర్, నివాసం: ప్లాట్ నం. 316 రోడ్ నం. 3, 8వ క్రాస్ తుమ్మబౌలి ఎల్‌బి నగర్ రాక్ టౌన్ కాలనీ పార్క్ మన్సూరాబాద్ హైదరాబాద్ - 500018 తెలంగాణ, 1 & 2 రెండూ కూడా:- ప్లాట్ నం. 70 & 71, గణేష్ నగర్ ఫేజ్ 3, రాగన్నగూడ హెచ్/ఓ తుర్కయంజల్ గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ మండై, రంగారెడ్డి జిల్లా, తుర్కెంజ్యల్, హైదరాబాద్-501510 తెలంగాణ నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన రుణ ఖాతా/యాప్ ఐడి 1224181 & 1241641 క్రింద రూ. 80,63,838.52/- (ఎనభై లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మరియు యాభై రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఒప్పంద బకాయిలతో పాటు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు వసూలు చేసుకొనుటకు నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు షెడ్యూల్ చేయబడిన ఆస్తిని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే" ప్రాతిపదికన విక్రయించాలని నిర్ణయించారు.

| సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|
| తెలంగాణ, హైదరాబాద్- 501510, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం క్రింద తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తుర్కయాంజల్ గ్రామ శివారు రాగన్నగడ్డ, గణేష్ నగర్ ఫేజ్-3 వద్ద ఉన్న సర్వే నెం.లు 285, 282, 285, 286, 299 మరియు 300 లలోని మొదటి అంతస్తులో 810 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 810 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 120.81 చ.మీ.లకు సమానమైన లేదా 144.5 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో 55.5 చ.గ.లు విస్తీర్ణము గల ప్లాట్ నెం.71దక్షిణ భాగము మరియు 89 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 70 ఉత్తర భాగము పై నూతనముగా నిర్మించబడిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.లు 54 మరియు 55, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.71 ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నెం.70 దక్షిణ భాగము | Rs. 87,00,000/- (రూపాయలు ఎనభై ఏడు లక్షలు మాత్రమే) | Rs. 8,70,000/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై వేలు మాత్రమే) |

(ఎ) బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 30.09.2025 సాయంత్రం 5:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, టైమ్స్ స్క్వేర్ టవర్, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్- 400059. (బి) బిడ్‌లు/వేలం ప్రారంభ సమయం & స్థలం: 03.10.2025 ఉదయం 10:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, టైమ్స్ స్క్వేర్ టవర్, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్- 400059.

ఏదేని ఇతర సమాచారం కొరకు శ్రీ ప్రతీక్ వర్మ, అధీకృత అధికారి (మొబైల్ నంబర్ +91-9819325685) వారిని పైన తెలిపిన చిరునామా వద్ద సంప్రదించవచ్చును.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద చట్టబద్ధమైన 15/30 రోజుల నోటీసు**

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల్లు/తనఖాదారులు వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేనిచో పైన తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి వేలం నిర్వహించబడును మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/ఖర్చుతో తిరిగి వసూలు చేసుకోబడును.

తేదీ: 02.09.2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదాబాద్ మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

# నిమజ్జనానికి డీజే అనుమతి లేదు

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## ఎస్సై నవీన్‌కుమార్



**కోదాడ,సెప్టెంబర్ 1 (నినాదం):** అనంతగిరి మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజే లు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని అనంతగిరి మండల ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ... వినాయకుని నిమజ్జన ఊరేగింపులో పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా రాజకీయాలకు సంబంధించిన పాటలు పెట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయకుడి శోభాయాత్రను ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు.ప్రతి నిమజ్జన కార్యక్రమం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

# వినాయక నిమజ్జనాలను..
# శాంతియుతంగా జరుపుకోవాలి





• ఎంపీ ఈటెల రాజేందర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వినాయక మండపాల నిర్వాహకులు నిమజ్జనాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిర్వాహకులకు సూచించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం, సుభాష్ నగర్, బాచుపల్లి, మల్లంపేట్ తదితర ప్రాంతాలలోని పలు వినాయక మండపాలను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లా రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, భారత్ సింహారెడ్డి, జెకె శేఖర్ యాదవ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**OFFICE OF THE RECOVERY OFFICER-I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**
1ST Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001

Form No. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
**DEMAND NOTICE**
**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**
**RC/268/2024** **20-08-2025**
**STATE BANK OF INDIA**
**Versus**
**Sri Niraj Sharma and Others**

To

**(CD 1) Sri Niraj Sharma, S/o. Sri S.S. Sarma,** Occ: Service, R/o. A1-901, Ramky Towers Elite, Gachibowli, Hyderabad, Telangana-500032.
**Also At :** F-601, Akme Ballet, Outer Ring Road, Doddanekundi, Behind Total Mall, Banglore North, Bangalore, Karnataka-560037.
**(CD 2) Mrs. Anita Sharma, W/o. Niraj Sharma,** Occ: Service, R/o. A1-901, Ramky Towers Elite, Gachibowli, Hyderabad, Telangana-500032.
**Also At :** H.No. 470, Sector-31, Faridabad, Haryana- 121003.
**(CD 3) M/s. Universal Realtors Pvt. Ltd., Rep. By Its Director Sri Vinod Sahaney,** Plot No. 25, 1st Floor, Sri Ganesh Magnum Opus, Jaybheri Enclave, Dlf Road, Gachibowli, Hyderabad, Telangana - 500032.
**Also At :** Near Botanica Project Main Entrace Gate, Beside Jayabherinexa Showroom, Jaybheri Encalve, Gachibowli, Hyderabad, Telangana-500032.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in **OA/173/2023** an amount of **Rs. 1,87,00,000/- (Rupees One Crore Eighty Seven Lakhs Only)** along with pendentellite and future interest @ **8.75%** Simple Interest Yearly w.e.f. **09-01-2023** till realization and costs of **Rs. 1,81,485/- (Rupees One Lakh Eighty One Thousands Four Hundred Eighty Five Only)** has become due against you (Jointly and severally / Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **22-10-2025 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

**(a)** Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

**(b)** All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **20-08-2025.**

**Recovery Officer,**
**Debts Recovery Tribunal, Hyderabad (DRT 2)**

OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607. ఫోన్: 0421-2221144 కార్పొరేట్ కార్యాలయం: సి/515, కనాకియా జిల్లియన్ జంక్షన్ ఆఫ్ ఎల్‌బిఎస్ రోడ్ & సిఎస్‌టి రోడ్ బికెసి అనెక్స్, కుర్లా (వెస్ట్), ముంబయి- 40070. టెలి: 022-26544000/8686103546/9167490977

(అనుబంధం - 4-ఎ) (రూల్ 8(6) & 9 (1) నిబంధనలను చూడుము)
స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ఇ-వేలం తేదీ: సెప్టెంబర్ 23, 2025

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టట్ట& యాక్ట్, (54 ఆఫ్ 2002) ("The SARFAESI Act, 2002") క్రింద అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద తగువిధముగా నమోదై ఉండి మరియు కంపెనీల చట్టముల, 1956లోని నిబంధనల క్రింద విలీనం చేయబడిన కంపెనీ అయిన Omkara PS-33/2021-22 Trust యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న CIN No U67100TZ2014PTC020363 మరియు 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం మరియు కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గద్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028 వద్ద కార్పొరేట్ కార్యాలయం కలిగిన ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL), వారి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/చార్జ్ యందున్న దిగువ తెలిపిన స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి(లు))లను అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేదీ: 25.01.2022 ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 5 క్రింద IREP క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సెక్యూరిటీలతో పాటు రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) యొక్క మొత్తం బకాయిలపై అన్ని హక్కులు, టైటిల్స్ & వడ్డీని పొంది ఉన్నారు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/తనఖాదారు(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన క్రింద పేర్కొన్న బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తి(ల)ను భౌతికముగా స్వాధీనం చేసుకుని మరియు పేర్కొన్న ఆస్తి(లు)లను క్రింద పేర్కొన్న తేదీన "ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది, రిజర్వ్ ధర, బయానా (ఇఎండి) మరియు ఇతర వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | బకాయి మొత్తం రూ.లలో | డిమాండ్ నోటీస్ తేది | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1. శ్రీనివాస చారీ బొరోజు (రుణగ్రహీత/తనఖాదారు) 2. శ్రీమతి స్వరూప బొరోజు (సహ-రుణగ్రహీత/ తనఖాదారు) 3. రాజు చెన్నోజు (హామీదారులు) 4. సతీస్ కుమార్ మారోజు (హామీదారులు) | 31.07.2025 నాటికి రూ.1,26,33,697/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఆరు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల తొంభై ఏడు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ.1,03,57,463/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమానా ఇతర ఛార్జీలతో కలిపి రూ.22,76,234/- | 08-10-2021 | 08-12-2022 |
| ఆస్తి వివరణ | | రిజర్వు ధర | బయానా |
| సూర్యాపేట్ జిల్లా, సూర్యాపేట్ టౌన్ & మండలం, బ్లాక్ నెం.9, వార్డు నెం.1, సూర్యాపేట్ మున్సిపల్ పరిధి క్రింద బేచిరాగ్ మాధారం రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.190లోని 177 చ.గ.లు లేదా 147.99 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 53 (భాగము) మరియు 54 (భాగము) భూమి. | | 15,00,000/- | 1,50,000/- |
| తనిఖీ తేది మరియు సమయం | | తేది: 10.09.2025, సమయం: మ.1.00 గం.లు- సా.4.00 గం.ల వరకు | |
| వేలం తేది మరియు సమయం | | తేది: 23.09.2025, సమయం: మ.3.00 గం.లు- సా.5.00 గం.ల వరకు | |
| బయానా చెల్లింపు & బిడ్ ఫారం దాఖలు కొరకు ఆఖరి తేది | | తేది: 22.09.2025, సా.06.00 గం.ల వరకు | |
| పెంపుదల విలువ | | రూ.20,000/- | |

1. బయానా డిపాజిట్ చేసిన కాగోరు బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం అవసరమైతే, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్", టెల్. హెల్ప్‌లైన్: ం91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ భవిక్ పాండ్యా, మొబైల్: 88666 82937 ఇ-మెయిల్ maharashtra@c1india.comను సంప్రదించవచ్చును.
2. ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్న లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కోసం, ఆసక్తి ఉన్న వ్యక్తి సంబంధిత అధీకృత అధికారి - షకీల్ నిపాని (మొబైల్ -8686103546), ఇ-మెయిల్: shakil.nipani@omkaraarc.com లేదా పని దినాలలో కార్యాలయ వేళల్లో పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించవచ్చును.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం http://omkaraarc.com/ auction.phpలో అందించిన లింక్‌ను చూడండి

స్టాట్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకానికి చట్టబద్ధమైన నోటీసు

ఈ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 8(6) & 9(1) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల క్రింద పై రుణ ఖాతా యొక్క రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు / తనఖాదారు(లు) కు పదిహేను రోజుల (15) రోజుల తప్పనిసరి నోటీసు కూడా. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో పబ్లిక్ వేలం ద్వారా అమ్మకం గురించి వారికి తెలియజేస్తూ, వారు కోరుకుంటే, పైన పేర్కొన్న విధంగా బకాయిలను వ్యయాలు & ఖర్చులతో పాటు చెల్లించడం ద్వారా ఆస్తులను తిరిగి పొందమని సలహా ఇవ్వడమైనది. చెల్లింపులో విఫలమైనచో, ఆస్తిని అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అభీష్టానుసారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 8 (5) కింద సూచించిన ఏదైనా పద్ధతుల ద్వారా విక్రయించబడును.

సం/-
తేదీ: 02.09.2025 అధీకృత అధికారి, ఓంకారా అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
స్థలం: సూర్యాపేట్, ఆం.ప్ర. (ఓంకారా PS33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా సామర్థ్యంతో వ్యవహరిస్తున్న)

# వినాయక నిమజ్జనంలో అపశృతి

## ప్రమాదవశాత్తు నీటిలో పడి తండ్రీ, కొడుకులు మృతి




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి నాగుల చెరువులో వినాయక నిమజ్జనానికి వెళ్లిన తండ్రీ కొడుకులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్నది. మృతుల కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపారు వివరాల ప్రకారం దుండిగల్ కు చెందిన శ్రీనివాస్, అతని కుమారుడు జాన్ వెస్లీ కాలనీ వాసులతో కలిసి గణేష్ నిమజ్జనానికి ఆటో లో వెళ్లారు. కాలనీ వాసులు నిమజ్జనం పూర్తి చేసుకుని ఇంటికి వచ్చారు.కానీ తండ్రి కొడుకులు కనిపించడం లేదని ఫోన్ చేశారు. అయిన ఫలితం లేక పోవటం తో ఇంట్లో వారికి సమాచారం అందించారు.ఇంటికి రాకపోవటం ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటం వలన ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు పిర్యాదు చేశారు. చెరువు వద్ద పరశీలించగా చెరువు వద్ద ఒక రాయి చిందర వందరగా ఉండటంం తో చీకట్లో చెరువులో ఆటో పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ డి ఆర్ ఎఫ్ బృందాలతో స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి చివరికి చెరువులో మునిగి మృత్యువాత పడిన తండ్రి కొడుకుల శవాలను వెలికి తీశారు. కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు శవాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ సాయిచైతన్య




నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం) : రక్తం దానం చేస్తే ఎన్నో ప్రాణాలు కాపాడగలమని ఇది ఒక మనిషి జీవితం కోసం మనం చేయగల గొప్ప సేవ అని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 66వ సంవత్సరం ఆవిర్భావం సందర్భంగా నిర్వహించిన " స్వచ్ఛంద రక్తదాన శిబిర " కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ ఫిల్లింగ్‌స్టేషన్‌లో సోమవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం కార్యక్రమం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించగా ముఖ్య అతిథి లుగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన రక్తం ఎవరికో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టగ లదని, అది మనకు తెలుసు అందుకే ఎప్పుడైనా అవకాశం ఉన్నప్పుడల్లా రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ తరపున, సామాజిక బాధ్యతగా ఇటు వంటి సేవా కార్యక్రమాల్లో ముందుం టామని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎం.పూర్ణచంద్రరావు, పోలీస్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు మోహన్ కిషోర్, అరుణ్ కుమార్, అబ్దుల్ ఫర్హాజ్, వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**





ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 1(నినాదం): నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టులో 10 మందిఉద్యోగులపదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్యశాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబ శివరెడ్డి,లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ,వైరా పి.హెచ్.సి.ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హాఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిఎస్‌సిడిఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా,కీలకంగా పని చేశారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వవిద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు.పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వారెన్ గ్రేడ్2గా ప్రభుత్వరంగంలో కెరియర్ ప్రారంభించానన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరుకావడం,తన పనితాను సిన్సియర్‌గా చేశానన్నారు.ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు.నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సీ సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు.అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు వచ్చే జబ్బులకు
# నివారణ చర్యలు చేపట్టాలి

**పశుసంవర్ధక శాఖ జెడి కు వినతిపత్రం ఇచ్చిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



ఖమ్మం, సెప్టెంబర్ 1(నినాదం): గొర్రెలకు సీజనల్ గా వచ్చే జబ్బుల పై నివారణ చర్యలు చేపట్టాలని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్. పురందర్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు [illegible] వినతిపత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ గా ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే నీలి నాలుక, గొంతు వాపు వ్యాధి, చిటుకు వ్యాధి, ఊపిరితిత్తుల నిమ్మోనియా అంటువ్యాధులు ఎక్కువగా వచ్చి గొర్రెలు మరణించే పరిస్థితి ఉంది. దీనివలన గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వీటిపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, [illegible] పెంపకం దారులకు జబ్బులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, నట్టల నివారణ మందులు వెంటనే పోయాలని, తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగిందని నాయకులు తెలిపారు. జెడి పురంధర్ ఈ సమస్యలపై స్పందించి వారం రోజులలో డివార్మింగ్ చేస్తామని, అదేవిధంగా ప్రస్తుతం వ్యాధి నిరోధక వ్యాక్సిన్సు కార్యక్రమ నడుస్తుందని, అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపినట్లుగా వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మోరి మేకల కోటయ్య తోడేటి లింగరాజు వాకధాని కోటేశ్వరరావు, వాకధాని వలరాజు బండారు ప్రభాకర్, కన్నెబోయిన రవి పల్లెబోయిన కోటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరామ్మ గృహప్రవేశ
# మహోత్సవానికి బెండలపాడు రెడీ

**3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు**

**మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం(ప్రతినిధి),సెప్టెంబర్1(నినాదం): అశ్వారావుపేట నియోజకవర్గం చండ్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈనెల 3 మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ఇందిరమ్మ ఇండ్లగృహప్రవేశ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని మంత్రి ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్దంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభ సంబంధించిన చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు.ముఖ్యంగా వర్షంపడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసె అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

# వైరా పినపాక బ్రిడ్జిపై త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



వైరా, సెప్టెంబర్ 1 (నినాదం) వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జి వద్ద ఎదురుగావస్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వైరా నుంచి తల్లాడవైపు ఎదురుగా వస్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణి కులకు గాయాలయ్యాయి. దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ ప్రయాణికులను అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీంతో ప్రమాద రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రమాద సంఘటన స్థలాన్ని వైరా ఏసిపి రహమాన్ సిఐ సాగర్ ఎస్సై పి రామారావు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## సీపీఎస్ భూతాన్ని అంతం చేసే వరకు
# తమ పోరాటాలను ఉధృతం చేస్తాం

**ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**




నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం) : తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎస్ భూతాన్ని అంతం చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీషర్ట్ లు, నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధన కొరకై, ఉద్యోగుల డిమాండ్ల కొరకై సీపీఎస్ భూతాన్ని అంతం చేసే వరకు తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నింటిని సాధించుకునేంత వరకు పోరాటాలు ఆపేది లేదని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కళ్యాణ మండపం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు ఏర్పాటుచేసిన పాత పెన్షన్ సాధన పోరాట సభ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా పక్షాన 400మందికి పైగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు తరలి వెళ్లారు.కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ నందు భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులందరూ కలిసి సామూహికంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్లు రమణ రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేతికుంట శేఖర్, పెద్దోళ్ళ నాగరాజు, శ్రీకాంత్, వినోద్, ప్రశాంత్, బాలయ్య, అమృత్ కుమార్, నారాయణ రెడ్డి, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి, స్వామి, మాణిక్యం, శంతన్, వినీత, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, రాజశేఖర్, ప్రవీణ్ రాజ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాష్, మంజుల, ఇందిరా, గీతారెడ్డి శ్రీవేణి, పద్మ, విజయలక్ష్మి, శ్రీప్రియ, ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరిమణులు హాజరయ్యారు.

# ముదిరాజ్ మహాసభ యువత జిల్లా అధ్యక్షుడిగా చందు ముదిరాజ్



కల్వకుర్తి, సెప్టెంబర్ 01 (నినాదం) : ముదిరాజ్ మహాసభ యువజన విభాగం నాగర్ కర్నూల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన చందు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం హైద్రాబాద్ నగరంలో జరిగిన సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చందు ముదిరాజ్ ను నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ యువత నూతన అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చందు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన ముదిరాజ్ జాతి, యువత అభ్యున్నతి కోసం శాయశక్తులా కృషి చేస్తానని, ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్,ఫిషరీస్ డైరెక్టర్ భానుచందర్ ముదిరాజ్ లతో పాటు పలు విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ధర్నా




నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం) : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ విద్రోహ దినాన్ని పాటిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యేలకు , ఎంపీలకు రెండు,రెండు పెన్షన్లు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలు ప్రజల కోసం పనిచేసిన వారికి మాత్రం పెన్షన్ లేదనటం దారుణమనియూనియన్ ప్రతినిధులు ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, జిల్లా నాయకులు సిర్ప హనుమాన్లు, రాధా కిషన్. సాంబశివరావు. బాల దుర్గయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపి కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్లు పరుపులు

గుండాల, సెప్టెంబర్ 1(నినాదం): గుండాల మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ హాస్పిటల్ నందు సిపి కంపెనీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు సౌజన్యంతో బెడ్లు పరుపులు 8, సెలూన్ స్టాండ్లు 2, నేబలైజర్లు 2 ప్రభుత్వ హాస్పిటల్ కి అందించారు. . ఈ కార్యక్రమంలో ఏవిపి అప్పిచై, డీఎంబి రాజశేఖర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్, గుండాల ఎస్సై సైదారాఫూఫ్, డాక్టర్ మనిష్ రెడ్డి,ఏవో వెంకటర




మణ, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, మానాల సతీష్, మానాల ఉపేందర్, తౌడిశెట్టి రాంబాబు, అయిత




శ్రీశైలం, అయిత నాగ మల్లయ్య, అయిత పూజిత్, గోలి కిరణ్ సిపి కంపెనీ ప్రతినిధులు గ్రామస్తులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఘోష్ కమిటీ వట్టి ట్రాష్ కమిటీ

**కాలేశ్వరం విచారణను సిబిఐకి అప్పగించడం రాజకీయ కుట్రే**

**మణుగూరులో మాజీ ఎమ్మెల్యే భారీ ర్యాలీ నిరసన**



మణుగూరు,సెప్టెంబర్ 1(నినాదం): రాష్ట్రానికి తలమానికంగా అన్నపూర్ణగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఘోష్ కమిటీతో విచారణ జరిపించి. మరల సిబిఐ అప్పగించడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోబిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగాకాంతారావు భారీ నిరసన ర్యాలీ వ్యక్తం చేశారు. సోమవారం మణుగూరులో పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుమాట్లాడుతూ. రాష్ట్రానికి అన్నపూర్ణంగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి లేనిపోని అబండాలు వేస్తూ,జస్టిస్ గోష్ కమిటీ ద్వారా విచారణ జరిపించడం అది ఎంత మాత్రం మంచిదికాదని ఆయన హెచ్చరించారు. ఈ గోష్ కమిటీ వట్టి ట్రాస్ కమిటీ అని గోష్ అనే వ్యక్తి ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కాలేశ్వరంపై లేనిఅబండాలను మోపి మాజీ సీఎం కేసీఆర్‌పై నేరం మోపే విధంగా కాంగ్రెస్ బిజెపి పార్టీ కలిసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని బిఆర్ఎస్ తీవ్రంగా నిరసిస్తుందన్నారు.ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణకి జరిగిన అన్యాయంపై నిలదీసి ప్రత్యేక రాష్ట్రంగా సాధించిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలను ఎండగట్టి ప్రత్యేక తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే వాటిపై విచారణ జరిపించి సునకానందం పొందుతున్నారని ఆయన ఆరోపించాడు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, విద్యుత్తు ఉత్పత్తిని పెంచేందుకు భద్రాద్రి పవర్ ప్లాంట్ యాదాద్రి పవర్ పాంట్లనునిర్మించి ఈ రాష్ట్రానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. చేసిన అభివృద్ధిని పక్కకుపెట్టి లేనిపో నీ అబండాలు వేసికేసీఆర్ ని నిందితుడిగా చిత్రీకరించడానికి, కాంగ్రెస్ బిజెపి రెండూ కలిసి సిబిఐ విచారణ జరిపిస్తామనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఘోష్ కమిటీలో ఉన్న లోపాలను శాసనసభలో విపులంగా వివరించగా మింగుడు పడని కాంగ్రెస్ సిబిఐ ఆహ్వానించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని లేనిపోని నిందలు వేసి ఈ ఏడాది కాలంలో ప్రాజెక్ట్ నుంచి నీరు విడుదల చేయకుండా రైతులకు తీవ్ర నష్టం చేకూర్చటం జరిగిందని ఆయన అన్నారు. గోష్ కమిటీపై వచ్చిన ఆరోపణను శాసనసభలో అప్పటి సాగునీటి ప్రాజెక్టు మంత్రి హరీష్ రావు ఇచ్చిన సమాధానాలకు కాంగ్రెస్ నాయకులకి భయం పట్టుకుందని ఆయన అన్నారు. శాసనసభ లో బి ఆర్ ఎస్ నేతలుహరీష్‌రావు, కేటీఆర్ ,ఇచ్చే సమాధానాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గర సమాధానం లేక మళ్లీ బిజెపిని ఆశ్రయించి సిబిఐ ద్వారా విచారణ జరిపించుతామనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.సుంకేసుల ప్రాజెక్టు కూలిపోవడంపై ఎందుకు విచారణ వేయలేదని,భద్రాచలం బ్రిడ్జినిర్మాణంలో ఒక పిల్లర్ కూలిపోయిన దానిమీద ఎందుకు విచారణ వేయలేదన్నారు.కావాలనే కాళేశ్వరాన్ని బూసిగా చూపించి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించినందుకు దమ్ము ధైర్యం చాలక కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీపై నిందలు మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎవరు దమ్ముంటే ఏంటోచూసుకుందామనే సవాలు విసిరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రతీక ఖైరతాబాద్ గణేష్



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం) : హైదరాబాద్ లోని ఖైరతాబాద్‌లోని వినాయకుడు తెలంగాణకు ప్రతిక వంటిదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. హైదరాబాద్ ఖైరతాబాద్ వినాయకుని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, సహచర ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పల్వాయి హరీష్, రామారావు పాటిల్ దర్శించుకోని ప్రతేక పూజ, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఖైరతాబాద్ గణేష్ ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంలో అత్యంత ఎత్తయిన ఉత్సవ విగ్రహంగా పేరు పొందిన ఖైరతాబాద్ గణేష్ కు, లడ్డుకు ఒక ప్రతేక స్థానం ఉందని అన్నారు. ఆ గణేశుని ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఖైరతాబాద్ గణేష్ దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ధన్‌పాల్‌ని సహచర ఎమ్మెల్యేలను ఉత్సవకమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతకర్మికుడు మృతి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం) : ప్రమాద వశాత్తు ఈత చెట్టు మీద నుంచి జారిపడి కల్లు గీతకర్మికుడు మృతి చెందిన ఘటన మాక్లూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలప్రకారం నిజామాబాద్ గౌడ్స్ కాలనీకి చెందిన గుడి కందుల యాదగౌడ్ వృత్తిరీత్యా గీతకార్మికుడు. ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం కల్లు గీయడానికి మాక్లూర్ మండలంలోని ఒడ్డేట్ పల్లి గ్రామంలోని వడ్డెట్టమ్మ గుడి దగ్గరలో గల చెరువు కట్టమీద ఉన్న ఈత చెట్ల వద్దకు కల్లుగీయడానికి వెళ్ళినట్లు తెలిపారు. అయితే సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కొడుకు ప్రశాంత్,అతని స్నేహితులతోపాటువడ్డేటమ్మ దగ్గరలో చెరువు కట్టపై వెతుకుతుండగా అక్కడ యాద గౌడ్ ఈత చెట్టుకింద చనిపోయి ఉండడం గమనించినట్లు ఎస్సై తెలిపారు. అయితే యాదవ్‌ఈతచెట్లనుంచి కల్లు గీసిన క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి తలకు చేతులకు కాళ్లకు గాయాలై మృతిచెందినట్లు తెలిపారు. ఈ విషయంపై మృతుడు యాద గౌడ్ చిన్న కొడుకు ప్రశాంత్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# జిల్లా అభివృద్ధిపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 1(నినాదం): నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలుపై దిశా నిర్దేశంచేశారు. సోమవారం కలెక్టర్ తనఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల పురోగతి, అమలులో ఉన్న అడ్డంకులు,ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చ జరిగింది. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లక్ష్యా లను నిర్దిష్టంగా చేరు కోవాలని కలెక్టర్ సూచిం చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, వేగవం తమైన అమలు మీద దృష్టిపెట్టాలనికలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. కలెక్టర్ బాదా వత్ సంతోష్, మాట్లాడుతూ. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనిఅన్నిశాఖల అధి కారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విధిగా పాటించాలని, ఈనెల నుంచి బయోమెట్రిక్ హాజరు ద్వారానే కలెక్టరే ట్‌లోనిఅన్నిశాఖల అధికారులు, సిబ్బంది జీతాలను విడుదల చేయనున్నట్లు,ఆవిధమైన చర్యలు తీసు కోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమయపాలన పాటించని అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని, తను ఆకస్మికంగా కార్యాలయాన్ని సంద ర్శించేటప్పుడు సిబ్బంది అందుబాటులో లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖకు సంబంధించిన పురోగతి, ప్రగతి వివరాలను తనకు పంపించాలని తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచేం దుకు, శాఖల పనితీరును సమీక్షించడంతోపాటు సమావేశాలను నిర్వహిస్తూన్నట్టు ఆయన పేర్కొన్నారు.అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, లక్ష్యాలను గడువు లోపుపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల నుండి కలెక్టర్ అనుమతికై వచ్చే ప్రతి ఫైల్‌ను ఈ ఆఫీస్ ద్వారానే తనకు పంపించాలని కలెక్టర్ అన్నిశాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన గురుకులాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరు గుదల దృష్ట్యా, ప్రతి అధికారి వారానికి కనీసం ఒక్కసారి ఆయా గురుకులాలను సందర్శించాల్సిం దిగా సూచించారు. విద్యార్థుల అవసరాలను నేరు గా తెలుసుకుని, అవసరమైన వనరులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురుకులాల్లో బోధనా పద్ధతులు, వసతి, ఆహారం, ఆరోగ్య అంశాలపై సమీక్ష జరిపి, సమ స్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకులాల సందర్శన సమయంలో అధికారులు మెనూ ప్రకా రం నాణ్య మైన భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని ప్రత్యే కంగా పరిశీలించాలి. విద్యా ర్థులకు పోషకాహా రంతో కూడిన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. భోజన నాణ్యతపై తరచూ సమీక్షలు జరిపి, అవసరమైతే వెం టనే మార్పులు చేయాలన్నారు.నాణ్యమైన భోజనం విద్యార్థుల ఆరోగ్యం,అభ్యాసంపై ప్రభావంచూపు తుందన్న విషయాన్ని గుర్తుంచుకుని, అందులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండలాల ప్రత్యేకఅధికారులు రాను న్న స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు కావల సిన అన్నిముందస్తు ఏర్పాట్లు విధిగా చూసుకో వాలని సూచించారు. ముఖ్యంగా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల్లో అవసరం ఏర్పాట్లు నెలకొల్పేం దుకు అధికారులు తమకు కేటాయిం చిన మం డలాలను సందర్శించి ఎంపిడిఓ లతో సమీ క్ష సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఉపాధ్యాయునికి
# ఘనంగా వీడ్కోలు



భీమదేవరపల్లి సెప్టెంబరు 01 (నినాదం న్యూస్):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పోలినేని రవి ప్రకాష్ తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య నిర్వహించిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు భాగంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపై వెళుతున్నాడు. సోమవారం ముల్కనూరు పాఠశాలలో ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో సాగర్ పిఎస్ హెచ్ఎమ్ గోపాల్ రెడ్డి, కొమురయ్య, రాజ్యాప్రభ శ్రీదేవి రాధిక ఎండిఎం సిబ్బంది మరియు విద్యార్థులు మరియు మియో మారెపల్లి సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి ఉత్సవ కమిటీలు సహకరించాలి

**జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్**





నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్1 (నినాదం):నాగర్ కర్నూల్‌లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకునేందుకు వినాయక చవితి ఉత్సవ కమిటీలు సహకరించాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ కోరారు.గతనెల 27న ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు నేటి వరకు ప్రశాంతంగా జరిగినప్పటికీ చివరి నిమజ్జనాన్ని వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించు కునే విధంగా నిమజ్జనం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుకొనసాగుతున్నాయని వీటితో పాటు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తూ ఎప్ప టికప్పుడు శాంతి భద్రతలను పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. సిసి కెమెరాల నిఘాతో డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో నాగర్‌కర్నూల్‌జిల్లాలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచనల మేరకు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో, ఇతర కల్వకుర్తి అచ్చపేట తదితర ప్రాంతాలలో కూడా పోలీసులు పటిష్టమైన నిఘాను బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా నిమజ్జనం రోజున తాగిన మైకంలో యువకులు ఊరేగింపులో పాల్గొంటే చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు.గణేష్ విగ్రహా లను పురవీధుల గుండా ఊరేగింపు చేస్తు న్న సందర్భంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ప్రధాన రహదారులు కూడళ్లలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు.కొల్లాపూర్. బిజినపల్లి. కల్వకుర్తి. తదితర ప్రధాన రహదారుల వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేస్తున్నా మని పేర్కొన్నారు. వినాయకుల ఊరేగింపు సందర్భంగా ఎక్కడ విద్యుత్ షాక్ ప్రమాదాలకు గురికాకుండా విద్యుత్ కరెంటు వైర్లకు తగలకుండా ఎలాం టి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త పాటించాలని సూచించారు. మజ్జనం చేస్తున్న సందర్భంలో చెరువులు కుం టలు వాగులలో చిన్న పిల్లలను దగ్గరికి రాకుండా కిలో మీటర్ దూరంలో ఉంచాల న్నారు. ఇటీవల కురిసినవర్షాలతో చెరువులు కుంటలు వాగులు పొంగిపొర్లుతున్న సందర్భంలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహి స్తుందని అందు వల్ల నిమజ్జనం చేసే ముందు కేవలం ఈత వచ్చిన వ్యక్తులు మాత్రమే నిమజ్జనంలో పాల్గొ నాలని సూచించారు. వీటితోపాటు అనేక సూచ నలను సలహాలను పోలీసుల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

**సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు**

**రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు**

**అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు**



**అన్నమయ్య, (నినాదం):** రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు, రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ముసకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పు వస్తుంది. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014–19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్లపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

# ఓఎమ్మార్ షీట్‌లో తప్పులు చేయొద్దు

**ఏ చిన్న తప్పు చేసినా చదువు వృథా**

**అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన**



**విజయవాడ,సెప్టెంబర్1(నినాదం):** అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృథా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడి సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఓఎమ్ఆర్ షీట్ ఇన్‌వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఓఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్షల్లో నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్–1, గ్రూపు–2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండిరగ్ వల్ల డిప్యూటీ– ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ విరీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు

## బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

**హైదరాబాద్,సెప్టెంబర్1 (నినాదం):** బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమ వారం మంత్రులు కొండా సురేఖ, సీత క్కతో కలిసి ఆయన మీడియాతో మా ట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభ మవుతాయన్నారు.


ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
రిజిస్టర్డ్ కార్యాలయం: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607. ఫోన్: 0421-2221144 కార్పొరేట్ కార్యాలయం: సి/515, కనాకియా జిలియన్ జంక్షన్ ఆఫ్ ఎల్‌బిఎస్ రోడ్ & సిఎస్‌టి రోడ్ బికెసి అన్నెక్స్, కుర్లా (వెస్ట్), ముంబయి- 40070. టెలి: 022-26544000/8686103546/9167490977

(అనుబంధం - 4-ఎ) (రూల్ 8(6) & 9 (1) నిబంధనలను చూడుము)
స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ఇ-వేలం తేదీ: సెప్టెంబర్ 23, 2025

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టస్ట్& యాక్ట్, (54 ఆఫ్ 2002) ("The SARFAESI Act, 2002") క్రింద అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద తగువిధముగా నమోదై ఉండి మరియు కంపెనీల చట్టముల, 1956లోని నిబంధనల క్రింద విలీనం చేయబడిన కంపెనీ అయిన Omkara PS-33/2021-22 Trust యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న CIN No U67100TZ2014PTC020363 మరియు 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం మరియు కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028 వద్ద కార్పొరేట్ కార్యాలయం కలిగిన ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL), వారి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/చార్జ్ యందున్న దిగువ తెలిపిన స్థిరాస్తి (సెక్యూర్డ్ ఆస్తి(లు))లను అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేదీ: 25.01.2022 ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 5 క్రింద IREP క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సెక్యూరిటీలతో పాటు రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) యొక్క మొత్తం బకాయిలపై అన్ని హక్కులు, టైటిల్స్ & వడ్డీని పొంది ఉన్నారు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/తనఖాదారు(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన క్రింద పేర్కొన్న బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తి(ల)ను భౌతికముగా స్వాధీనం చేసుకుని మరియు పేర్కొన్న ఆస్తి(లు)లను క్రింద పేర్కొన్న తేదీన "ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది, రిజర్వ్ ధర, బయానా (ఇఎండి) మరియు ఇతర వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | బకాయి మొత్తం రూ.లలో | డిమాండ్ నోటీస్ తేది | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1. శ్రీ కాశీమ్ పీరా షేక్ (రుణగ్రహీత/తనఖాదారు) 2. శ్రీమతి రజియా బేగం షేక్ (సహ-రుణగ్రహీత/ తనఖాదారు) 3. శ్రీ శివా రెడ్డి కాకర్ల (హామీదారు) | 31.07.2025 నాటికి రూ.24,73,165/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల నూట అరవై ఐదు మాత్రమే) (31.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ.20,02,820/- మరియు ఒప్పంద వడ్డీ మరియు జరిమానా ఇతర ఛార్జీలతో కలిపి రూ.4,70,345/- | 04-07-2022 | 12-10-2022 |
| ఆస్తి వివరణ | | రిజర్వు ధర | బయానా |
| ఆంధ్ర ప్రదేశ్- 515001, అనంతపూర్ జిల్లా, బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయితీ, అనంతపూర్ రిజిస్ట్రేషన్ వద్ద సర్వే నెం. 728/2లో ఉన్న 61.00 చ.గ.ల విస్తీర్ణము గల నెం.39 గల నివాస ఖాళీ ప్లాట్‌కి సంబంధించిన యావదాస్తి. | | 11,07,000/- | 1,10,700/- |

| | |
|---|---|
| తనిఖీ తేది మరియు సమయం | తేది: 10.09.2025, సమయం: మ.1.00 గం.ల- సా.4.00 గం.ల వరకు |
| వేలం తేది మరియు సమయం | తేది: 23.09.2025, సమయం: మ.3.00 గం.ల- సా.5.00 గం.ల వరకు |
| బయానా చెల్లింపు & బిడ్ ఫారం దాఖలు కొరకు ఆఖరి తేది | తేది: 22.09.2025, సా.06.00 గం.ల వరకు |
| పెంపుదల విలువ | రూ.20,000/- |

1. బయానా డిపాజిట్ చేసిన కాగోరు బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం అవసరమైతే, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్", టెల్. హెల్ప్‌లైన్: o91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ భవిక్ పాండ్యా, మొబైల్: 88666 82937 ఇ-మెయిల్ maharashtra@c1india.comను సంప్రదించవచ్చును.
2. ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్న లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కోసం, ఆసక్తి ఉన్న వ్యక్తి సంబంధిత అధీకృత అధికారి - షకీల్ నిపాని (మొబైల్ -8686103546), ఇ-మెయిల్: shakil.nipani@omkaraarc.com లేదా పని దినాలలో కార్యాలయ వేళల్లో పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించవచ్చును.

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం http://omkaraarc.com/ auction.phpలో అందించిన లింక్‌ను చూడండి

స్టాట్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకానికి చట్టబద్ధమైన నోటీసు

ఈ నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 8(6) & 9(1) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల క్రింద పై రుణ ఖాతా యొక్క రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు / తనఖాదారు(లు) కు పదిహేను రోజుల (15) రోజుల తప్పనిసరి నోటీసు కూడా. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో పబ్లిక్ వేలం ద్వారా అమ్మకం గురించి వారికి తెలియజేస్తూ, వారు కోరుకుంటే, పైన పేర్కొన్న విధంగా బకాయిలను వ్యయాలు & ఖర్చులతో పాటు చెల్లించడం ద్వారా ఆస్తులను తిరిగి పొందమని సలహా ఇవ్వడమైనది. చెల్లింపులో విఫలమైనచో, ఆస్తిని అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అభీష్టానుసారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 8 (5) కింద సూచించిన ఏదైనా పద్ధతుల ద్వారా విక్రయించబడును.

సం/-
తేదీ: 02.09.2025 — అధీకృత అధికారి, ఓంకారా అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
స్థలం: అనంతపురం, ఆం.ప్ర. — (ఓంకారా PS33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా సామర్థ్యంతో వ్యవహరిస్తున్న)


# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలి

**నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక**



**విజయవాడ,సెప్టెంబర్1(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీ పైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని... తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని.. ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నా తీరు మార్చుకుంటానని జిల్లా కలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన ఒరవడిని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు అర్జీదారుడు వారి సమస్యను నేరుగా వేదిక వద్ద ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వోలను కలిసి అర్జీలను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకునేవారు. ఆర్జీదారుని సమస్యను విని పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులను పిలిచి ఆర్జీలను అప్పగించే వారు. ఇప్పటి నుంచి నిర్వహించే పీజీఆర్ఎస్ ఇందుకు భిన్నంగా కొనసాగింది. అర్జీదారుడు వారి ఆర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకు న్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమ స్యకు గల మూల కారణం తెలుసుకుని సమ స్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవ డంతో పాటు సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు వల్ల కింది స్థాయి నుండే సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బం దులు తెలుసుకోవడంతో పాటు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారు లలో కల్పించేందుకు వీలవుతోంది. కార్యక్ర మంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినా లని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, ఆర్జీదా రుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పిజిఆర్ఎస్ పై ప్రజల పెట్టుకున్న నమ్మకానికి మరింత బలం చేకూర్చేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఇకపై ఆర్జీల పరిష్కారంలో ఎటు–వంటి జాప్యం జరిగిన అందుకు సంబంధిత జిల్లా అధికారిదే భాధ్యత వహించాల్సి ఉంటు–ందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ– కలెక్టర్ కె.పోసి బాబు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


NEOGROWTH
Lending simplified. Growth amplified.

మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059. T: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

వేలం/అమ్మకపు ప్రకటన అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)
చరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద

SARFAESI చట్టము, 2002లోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారిచే నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల్లోపు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో క్రింద తెలిపిన రుణగ్రహీత విఫలమైనందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) & 9 క్రింద నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటర్" అని పిలువబడును)కు తనఖా పెట్టిన స్థిరాస్తుల వేలం అమ్మకాన్ని నిర్వహించడానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)లోని నిబంధనల ప్రకారం మరియు సెక్షన్ 13 (4)లోని నిబంధనల ప్రకారం మరియు దాని క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకునుచూ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు మరియు ఇతర ఒప్పంద బకాయిలను రాబట్టుకొనుటకు నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు షెడ్యూల్ ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగ" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించాలని నిర్ణయించినారు.

| క్ర.సం. | రుణ ఖాతా/ యాప్ ఐడి మరియు రుణగ్రహీత / సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా | బకాయి మొత్తం రూ.లలో | డిమాండ్ నోటీస్ తేది / స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|---|---|
| 1. | Loan Account/App ID 1292132 & 1311327 1. లక్ష్మీ శ్రీనివాస గోల్డ్ వర్క్స్ (వ్యాపారి), (దాని ప్రొప్రైటర్లు/ అధీకృత సంతకం దారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ), డి.నెం. 27-32-22/1, దున్నా వారి వీధి, గవర్నర్‌పేట్, విజయవాడ-520002 ఆంధ్రప్రదేశ్, మొబైల్ నెం.+91-7981374287/satyanarayana.raparthi55@Gmail.com 2. సత్యనారాయణ రాపర్తి, 3. రాపర్తి మాణిక్యాలరావు, 1 నుండి 3 అందరి నివాసం: డోర్ నెం. 5-165/బి-24, వార్డ్ నెం. 5, ఆర్.ఎస్. నం. 232/1ఇ, ఇందిరా నగర్, మంగళగిరి మున్సిపల్ ఏరియా మంగళగిరి సబ్ జిల్లా ఎల్లక, గుంటూరు, రామాలయం వీధి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్. | 10.03.2025 నాటికి బకాయి రూ. 36,66,567.51/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల అరవై ఏడు పైసలు యాభై ఒకటి మాత్రమే). | 19.03.2025 / 20.06.2025 లాంఛనప్రాయ స్వాధీనత | Rs. 55,00,000/- (రూపాయలు యాభై ఐదు లక్షలు మాత్రమే) / Rs. 5,50,000/- (రూపాయలు ఐదు లక్షల యాభై వేలు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ: ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522003, ఎస్ఆర్ఓ మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, ఇందిరా నగర్, అస్సెస్‌మెంట్ నెం. 1023002474, డి.నెం. 5-165-బి-24, ఆర్ఎస్ నెం. 232/1ఇలో ఉన్న భవనముతో పాటు 116.6 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం యావదాస్తి. మరియు సరిహద్దులు:- తూర్పు:- బజార్, పడమర:- దిబ్బయ్య ఆస్తి, ఉత్తరం:- ఆర్ సత్యనారాయణ బి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం:- కంచెర్ల రోశయ్య ఆస్తి.

(ఎ) బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 30.09.2025 సాయంత్రం 5:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, టైమ్స్ స్క్వేర్ టవర్, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్- 400059. (బి) బిడ్‌లు/వేలం ప్రారంభ సమయం & స్థలం: 03.10.2025 ఉదయం 10:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, టైమ్స్ స్క్వేర్ టవర్, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్- 400059.

| క్ర.సం. | రుణ ఖాతా/ యాప్ ఐడి మరియు రుణగ్రహీత / సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా | బకాయి మొత్తం రూ.లలో | డిమాండ్ నోటీస్ తేది / స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|---|---|
| 2. | Loan Account/App ID : 1228049-1232657 & 1205109 1. రాజేష్ కిరాణా అండ్ జనరల్ స్టోర్, (ప్రొప్రైటర్‌షిప్ సంస్థ దాని యజమానులు/అధీకృత సంతకందారు), డి/నెం. 19-21-11, రంగిరాజు వీధి, వార్డ్ 23, విశాఖపట్నం -530001 ఆంధ్రప్రదేశ్ 2. రాజేష్ బరాతం, నివాసం: 10-40-1/1, ఫ్లాట్ నం 302, వైష్ణోవి మే ఫ్లవర్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002 ఆంధ్రప్రదేశ్ మరియు 19-18-3, రంగిహీజు వీధి, చెంగలారపేట, విశాఖపట్నం-530001 ఆంధ్రప్రదేశ్ 1 & 2 చిరునామా: యూనిట్ నెం. 1, గ్రౌండ్ ఫ్లోర్, బాబా రెసిడెన్సీ, డి/నెం. 4-2-2, ఎస్.నెం.75, పెద వాల్టెయిర్ విలేజ్, నారాయణ స్కూల్ దగ్గర, వైజాగ్ - 530017 ఆంధ్రప్రదేశ్ | 02.07.2024 నాటికి 38,20,253.16/- రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై వేల రెండు వందల యాభై మూడు మరియు పైసలు పదహారు మాత్రమే) | 08.07.2024 / 03.10.2024 భౌతిక స్వాధీనత | Rs. 36,00,000/- (రూపాయలు ముప్పై ఆరు లక్షలు మాత్రమే) / Rs. 3,60,000/- (రూపాయలు మూడు లక్షల అరవై వేలు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ: ఆంధ్ర ప్రదేశ్, వైజాగ్- 530017, నారాయణ స్కూల్ సమీపాన, పెద వాల్తేరు గ్రామం, ఎస్ నెం. 75, అస్సెస్‌మెంట్ నెం. 1086134380, డి/నెం. 4-2-2, "బాబా రెసిడెన్సీ". గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాస యూనిట్ నెం.1 యావదాస్తి. విస్తీర్ణము సుమారు 794 చ.అ.లు అనగా 27.66 చ.గ.లు (కామన్ ఏరియాలు, కామన్ ప్యాసేజ్‌తో కలుపుకొని). సరిహద్దులు:- తూర్పు:- లిఫ్ట్, కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, పడమర:- మున్సిపల్ రోడ్‌కు ఎదురుగా ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం:- ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం:- ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్,

(ఎ) బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 15.09.2025 సాయంత్రం 5:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షూ టవర్, 6వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500062. (బి) బిడ్‌లు/వేలం ప్రారంభ సమయం & స్థలం: 16.09.2025 ఉదయం 10:00 గంటలకు, ఇ-వేలంలో వెబ్‌సైట్ చిరునామా https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షూ టవర్, 6వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500062.

ఏదేని ఇతర సమాచారం కొరకు శ్రీ ప్రతీక్ వర్మ, అధీకృత అధికారి (మొబైల్ నంబర్ +91-9819325685) వారిని పైన తెలిపిన చిరునామా వద్ద సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద చట్టబద్ధమైన 15/30 రోజుల నోటీసు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల్లు/తనఖాదారులు వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నారు, లేనిచో పైన తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి వేలం నిర్వహించబడును మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/ఖర్చుతో తిరిగి వసూలు చేసుకోబడును.

తేదీ: 02.09.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు/వైజాగ్, ఆంధ్రప్రదేశ్ — మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్


# బీహార్ ఎన్నికల కోసమే రాహుల్ వ్యాఖ్యలు

**సమాజం రాహుల్‌ను తిప్పి కొడుతుంది**

**ఓట్ చోరీ పేరుతో రాజకీయ లబ్దికి యత్నం**

**బిజెపి శ్రేణులు ఇలాంటివారిపట్ల అప్రమత్తంగాఉండాలి**

**రాజమండ్రి సదస్సులో బిజెపి అధ్యక్షుడు మాధవ్**



**రాజమహేంద్రవరం,సెప్టెంబర్1(నినాదం):** బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లి పట్ల నీచంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలను సమాజం కచ్చితంగా తిప్పి కొడుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వినిపిస్తోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆందోళన చెంది ప్రతిరోజూ అబద్దాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు పీవీఎన్ మాధవ్. ఓటు– చోరీ అనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిన రాహుల్ గాంధీ.. ఏ విషయాన్ని బయట పెట్టలేకపోయారని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల్లో పర్యటించానని తెలిపారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లాకు చేరుకున్నానని చెప్పుకొచ్చారు. అత్యంత ప్రాశస్తం, తెలుగు భాషకు పుట్టినిల్లు, కందుకూరి వీరేశలింగం లాంటి వ్యక్తులు నడయాడిన నేల రాజమహేంద్రవరానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉద్ఘాటించారు పీవీఎన్ మాధవ్. సాహిత్య స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ అనేక చోట్ల సారథ్యం కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. రాజమండ్రి పుష్కరాలకు టూరిజం పరంగా ఇప్పటికే కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్, సీఎం చంద్రబాబు టూరిజం ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. కుంభమేళా తరహాలోనే రాజమండ్రి పుష్కరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని వెల్లడించారు. రాజమండ్రి హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక అభివృద్ధికి రూ. 147 కోట్లు– మంజూరయ్యాయని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇకపోతే రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్టం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని పీవీఎన్ మాధవ్ తెలిపారు. రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి విస్తృతసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పార్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది. కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదువులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నాయకులు కింగ్‌తో పాటు కింగ్‌మేకర్ కావాలి. ప్రజాక్షేత్రంలో పార్టీ నాయకులు తిరిగి ప్రజల సమస్యలకు పరిష్కారం విషయంలో చొరవ చూపాలి. కేంద్ర, రాష్ట్ర కూటమిప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు–బడి ఉంది. ఇప్పటికే రూ.15వేల కోట్లు– నిధులు ఇచ్చింది. జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి నిధులు ఇస్తోంది. మోదీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. దేశానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసింది. రాహుల్ గాంధీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. ప్రధాని మోదీ తల్లిని రాహుల్ గాంధీ విమర్శించడం చూస్తే ఆయన రాజకీయానికి అర్హుడా అనిపిస్తుంది. మరోవైపు పిల్ల కాంగ్రెస్ వైకాపా గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని దోచేసిందని మాధవ్ విమర్శించారు. మూల సిద్ధాంతం వదలకుండా నాయకత్వ పటిమతో, సమగ్ర విధానాలతో భాజపా ముందుకెళ్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. 1980లో కేవలం రెండు స్థానాల నుంచి ప్రారంభమై, అధికారానికి చేరువైన భాజపా ప్రస్థానంలో కార్యకర్తల భాగస్వామ్యం ప్రధానమని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు– వస్తాయని ఇండియా టు–డే మూడ్ ఆఫ్ సర్వే తేల్చిందని, ఇప్పటికీ మోదీ పట్ల 58శాతం ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నట్లు– తేలిందని అన్నారు. అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు మోదీ తీసుకున్నారు. 500 ఏళ్లకుపైగా ఎదురుచూస్తున్న అయోధ్యలో రామ మందిర నిర్మాణం కూడా జరిగింది. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని మోదీ ప్రకటించి ఆ మేరకు కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఘనత భాజపా కార్యకర్తలకే దక్కుతుంది.మాధవ్ చేపట్టిన పర్యటన అభినందనీయం. ఆయనకు అందరూ అండగా ఉండి పార్టీని పటిష్ఠం చేయాలని అన్నారు.

# దక్షత కలిగిన నాయకుడు చంద్రబాబు


**ఎన్ఓ సంక్షోభాలను పరిష్కరించిననేత**

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు**

**అమరావతి,సెప్టెంబర్1(నినాదం):** ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి బాధ్యతలు చేపట్టి 30ఏళ్లు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. ఆయన పానలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రపంచనేతగా గుర్తింపు పొందారని అన్నారు. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. నాడు చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు. విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో ఆంధప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి కుటు–ంబం నుంచి ఒక ఐటీ– ఉద్యోగి ఉండేలా నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేశారు. ప్రతి కుటు–ంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు. నవ్యాంధ్ర సీఎంగా స్వర్ణాంధ్ర నిర్మాణానికి విజన్ 2047 లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకెళ్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అమరావతి, పోలవరం నిర్మాణం.. విశాఖను ఆర్థిక, ఐటీ– రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని గొట్టిపాటి పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో ఏర్పడనున్న మరో అల్పపీడనం

**అప్రమత్తంగా ఉండాలని ఐఎండి హెచ్చరిక**



**విశాఖపట్నం, సెప్టెంబర్1(నినాదం):** బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు భారీ నుంచి అతిభారీ వర్ష సూచన ఉన్నట్లు– పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలావుంటే ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని తమ్మిలేరు జలాశయానికి వరదనీరు పోటెత్తుతుందని తమ్మిలేరు జలాశయం ఇరిగేషన్ ఏఇ లాజర్ బాబు తెలిపారు. సోమవారం ఏఇ లాజర్ బాబు మాట్లాడుతూ ... తమ్మిలేరు జలాశయం ప్రస్తుత నీటిమట్టం 348.8 ఉండగా, ఇన్‌ఫ్లో 1800 క్యూసెక్కులు ఉండగా 3000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. తమ్మినేని జలాశయం పరీవాహ ప్రాంతాలు ధర్మాజీగూడెం గొల్లపూడిలోపుడి బలివే, ఏలూరు జలాశయం చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సంపాదకీయం

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్దతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపు నివవ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు– ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్టానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

## బిసి బిల్లుకు మండలి ఆమోదం

హైదరాబాద్ :

తెలంగాణ శాసనమండలలో సోమవార బీఆర్‌ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తరవాత నిరవధికంగా వాయిదా పడిరది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు– వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్‌ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. అసెంబ్లీలోకాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చైర్మన్ పోడియం దగ్గర బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసనమండలిలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక పేపర్లు చింపి మండలి చైర్మన్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. అయితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసనలతో శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.

# పరకాల ఊచకోతకు 79 ఏళ్లు!

**రజాకార్ల దాడికి సజీవ సాక్ష్యం పరకాల అమరధామం..**
**(ఏటా సెప్టెంబరు 2న అమరులకు నివాళి)**



స్వేచ్ఛా స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. హనుమ కొండ జిల్లా పరకాల లో జరిగిన పోరాటం చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకుంది. మరో జలియన్ వాలా బాగ్ పోరాటం గా చరిత్ర పుటల్లోనూ పరకాల పేరు తెచ్చుకుంది. అజ్ఞాతంలోకి వెళ్లిన నాయకుల పిలుపు మేరకు గ్రామాలలో నిజాం నిరంకుశ పాలన రజాకార్లు బెదిరిస్తూ ప్రజలు త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. ఆ కార్యక్రమానికి 1947 సెప్టెంబర్ 2న అనేక గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. పరకాల కి సుమారు ఐదు కిలోమీటర్ల పొడవు ఊరేగింపు సాగింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో కలపాలి అంటూ నినాదాలు చేశారు. వందే మాతరం అంటూ ర్యాలీ కొనసాగింది. అదే సమయములో రజాకార్లు పట్ట రాని కోపమును చూపి మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన వారిని చెట్టుకు కట్టేసి దారుణంగా చంపారు. ఆ సమయములో తెలంగాణ సాయుధ పోరాట వీరులు పరకాల పక్కన ఉన్న చెన్న కేశవ స్వామి ఆలయం పక్కన ఉన్న చంద్రగిరి గుట్ట దగ్గర సాయుధ పోరాటం జరిపారు. మందుగుండు సామాగ్రి, తపంచాలతో తమ స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయినా రజాకార్లు వీరిని వదిలిపెట్టలేదు. వీరి శిబిరాలపై తరచూ దాడులు చేస్తూనే ఉన్నారు. చివరగా 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం ప్రభుత్వం లొంగిపోవడంతో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నారు.ఆ మట్టి.. రజాకార్లు పారించిన రక్తపుటేర్లకు సాక్ష్యం! నిరంకుశ నిజాం నుంచి సాతంత్ర్యాన్ని కాంక్షించి అమరులైన యోధుల పోరాటానికి సాక్ష్యం! అదే.. మరో జలియన్‌వాలాబాగ్ ఘటనగా చరిత్రలో నిలిచిపోయిన పరకాల ఊచకోత ఘటన! సరిగ్గా 79ఏళ్ల క్రితం.. 1947లో ఇదే రోజున (సెప్టెంబరు2న) జాతీయ పతాకాన్ని ఎగురవేయాలనే కాంక్షతో చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేషసంఖ్యలో హాజరైన ప్రజలపై రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. నాటి ఘటనలో 15మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతోమంది క్షతగాత్రులయ్యారు! 20 ఏళ్లక్రితం అమరుల స్మారకార్థం ఊచకోత జరిగిన ప్రాంతంలో అప్పటి బీజేపీ నేత, మాజీ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు కేంద్రమంత్రి హోదాలో అమరధామాన్ని నిర్మించారు. ఏటా సెప్టెంబరు 2న అక్కడ స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు,విలేఖరులు నాటి ఘటనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తుంటారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణములో తహసిల్ రోడ్ లో అమరదామం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంధి.రజకార్ల చేతిలో చంపపడిన వారి శిల్పాలు వరుస క్రమంలో అమర్చినారు.చేతులు పిడికిలి ఎత్తి,ఒక చేతిలో కర్ర పట్టి పోరాటానికి పయనిస్తూ వున్నట్లు వుంటాయి.గుమ్మటం పై భాగాన చెట్టుకి కట్టి చంపిన దృశ్యాలు,వారి దేహం నుండి తూట తగిలి రక్తం కారడం,కాళ్లు తెగి పడిన ఘటన ఒళ్లు జలధ రిస్తుంది.ఆ శిల్పాలు,మట్టి మనుషుల బొమ్మలు చూస్తె నర నరాన ఆవేశం పొంగి పొర్లుతుంది.యుద్ధం కి సై అన్నట్లు భావన కలుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఉద్యమం లో సభలు,సమావేశాలు,ర్యాలీ లు,ధూమ్ –దాంలకు,ఆట పాటలకు వేదిక గా నిలిచింది.కొన్ని విప్లవ సినిమాల,సీరియల్ల షూటింగుల కు నిలయం గా మారింది.పర్యాటకులు నిత్యం వందల సంఖ్య లో నిత్యందర్శించుకుంటున్నారు.అమరధామం పక్కన వున్న పార్క్ లో వివిధ రకాల మొక్కలు పచ్చదనం తో నిండి స్వచ్ఛమైన గాలిని అందిస్తూ వున్నాయి.పట్టణ వాసులు ఉదయం,సాయంత్రం వేళల్లో ఈ పార్క్ కి వచ్చి సేద తీరుతున్నారు. పరకాల మట్టి వాసన అందరిలో వీరత్వానికి సంకేతంగా నిలుస్తుంది.పరకాల ఊచకోత లొ అసువులు భాసినవారు రంగాపూర్ (మొగుళ్ల పల్లి మండలం),కానిపర్తి( రేగొండ) వారు గా చరిత్ర తెలుపుతూ వుంది.అమరవీరుల ఆశయలను కొనసాగించుదాం.వారి బాట లో పయనం చేద్దాం.వారి త్యాగములను స్మరించుకుందాం.బావి తరాలకు వారి పోరాట పటిమను తెలుపుధాం.అమరధామం ని మరింత అభివృద్ధి చేయాలి.నేటి తరం విద్యార్థులు అమరధామం గూర్చి తెలుసుకోవాలి.

**కామిడి సతీష్ రెడ్డి,**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం**
**రాష్ట్ర అధ్యక్షుడు, 9848445134**

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

కాబూల్ :

అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడిరచింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు– తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు–ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు– ఎదుర్కొంటు–న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు.

## రష్యా చమురుతో భారత్ వ్యాపారం

**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**
**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

వాషింగ్టన్ :

అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చి యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు– వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

# భూదాన్ భూములపై ఈడీ దర్యాప్తు ముమ్మరం




**భూదాన్ భూములపై ఈడీ దర్యాప్తు ముమ్మరం**
**4.80 కోట్లు విలువైన ఆస్తులను జప్తు**

హైదరాబాద్ :

తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు– విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు– గుర్తించింది. అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తో పాటు– అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు– ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు– ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఇక మనీలాండరింగ్ కింద వీరిపై ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు– సమాచారం. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు– వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ఎ లాట్లు–గా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు–.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో భూదాన్ భూమి వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసి పలుమార్లు విచారించింది. అలాగే అప్పటి ఎమ్మెల్యేలకు సైతం నోటీ–సులు ఇచ్చి వారిని కూడా ఈడీ విచారించింది. భూదాన్ భూముల్లో ఎవరెవరైతే ఎ లాట్లు– కొనుగోలు చేశారో.. వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, వారిపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. అందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో పాతబస్తీలో ముమ్మర సోదాలు నిర్వహించారు. ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ కేసులో ఖదీర్ ఉన్నీసా పాత్ర చాలా కీలకమని గుర్తించినట్లు– తెలుస్తోంది. ఖదీర్ ఉన్నీసా తండ్రి ఈ 50 ఎకరాల భూమిని గతంలో భూదాన్ బోర్డుకు దానంగా ఇచ్చారు. 2021లో ఈ ఖదీర్ ఉన్నీసా తన తండ్రికి వారసురాలు తానే అంటూ వచ్చి 50 ఎకరాలు తనకు బదిలీ చేయాలంటూ అర్జీ పెట్టుకుంది. ఆ వెంటనే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద రిజిస్ట్రర్ చేశారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్‌గా అమయ్ కుమార్‌తో పాటు– కిందస్థాయి సిబ్బంది కూడా హడావుడిగా.. ఎలాంటి విచారణ జరుపకుండా ఈ 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నిసా పేరు మీద బదిలీ చేశారు. ఈ విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఖదీర్ ఉన్నిసాతో పాటు– మరికొంత మంది 50 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి చాలా మందికి విక్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భూములు కొనుగోలు చేసిన వారిలో.. ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నారని తెలుస్తోంది. అయితే నాగారం, మహేశ్వరం ప్రాంతాల్లో భూముల రేట్లు– భారీగా ఉన్నాయి. మరో వైపు భూదాన్‌కు సంబంధించి భూములు క్రయ విక్రయాలు చేసేందుకు అవకాశం ఉండదు. ఈ క్రమంలో ఖదీర్ ఉన్నిసాకు త్వరిత గతిన భూమిని రిజిస్ట్రేషన్ చేయడం వెనక కారణాలేంటి అనే దానిపై ఇప్పటికే అధికారులు పలు మార్లు విచారణ జరిపి.. అప్పటి కలెక్టర్ అమయ్ కుమార్‌తో పాటు– మిగిలిన వారి వద్ద స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే ఎ`లాట్లు– విక్రయించారో, ఎవరైతే భూములు కొనుగోలు చేశారో వారి ఇళ్లను టార్గెట్ చేసుకుని సోదాలు కొనసాగించిన విషయం విదితమే.

కొబ్బరి దినోత్సవం

# సంప్రదాయానికి ప్రతీక, స్థిరత్వానికి మూలం



కొబ్బరి చెట్టును కల్పవృక్షం అని పిలవడానికి కారణం దాని ప్రతి భాగం ఉపయోగకరమై ఉండడమే. వేర్లు, కాండం, ఆకులు, పండు అన్నీ మానవ జీవితానికి ఉపయోగ పడతాయి. కొబ్బరి నీరు సహజమైన ఎలక్ట్రోలైట్‌లకు నిలయం. 100 మిల్లీ లీటర్ల కొబ్బరి నీటిలో సుమారు 19 క్యాలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 250 మిల్లీ గ్రాముల పొటాషియం, 25 మిల్లీ గ్రాముల సోడియం ఉంటాయి. క్రీడాకారులకు, శ్రమతో జీవించే వారికి ఇది సహజ శక్తినిస్తుంది. కొబ్బరి నూనెలో 90 శాతం మధ్యస్థ శృంఖల కొవ్వు ఆమ్లాలు (MCTs) ఉంటాయి. వీటిలో లౌరిక్ ఆమ్లం శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొబ్బరి పాలు విటమిన్ సి, ఇ, బి కంప్లెక్స్, ఇనుము, మగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలతో నిండిపోయి ఉంటాయి. కొబ్బరి తురుము మిఠాయిలు, వంటకాల్లో రుచిని పెంచడమే కాకుండా అధిక ఫైబర్‌తో జీర్ణక్రియకు తోడ్పడుతుంది. కొబ్బరి చెట్టు ఆకులను గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పుల కోసం, చాపలు, ముట్టెలు తయారీకి ఉపయోగిస్తారు. పీచు నుండి తాడులు, గోనె సంచులు, పరుపులు, బ్రష్‌లు తయారవుతాయి. తాటి కాండంతో గృహోపకరణాలు, ఫర్నిచర్ తయారు చేస్తారు. చిప్పలను బయోమాస్ ఇంధనంగా వినియోగిస్తారు. కొబ్బరి చెట్టు వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అమూల్యమైన వనరుగా నిలుస్తుంది.(ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 6.3 కోట్ల మెట్రిక్ టన్నుల కొబ్బరి ఉత్పత్తి అవుతుంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భారతదేశం మూడు ప్రధాన ఉత్పత్తి దారులు. వీటి లోనే ప్రపంచ ఉత్పత్తిలో 70 శాతం వస్తుంది. భారత దేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు. 2023 గణాంకాల ప్రకారం దేశంలో 21 లక్షల హెక్టార్లకు పైగా కొబ్బరి సాగు విస్తరించి ఉంది. సంవత్సరానికి సుమారు 1.9 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. కేరళ ఒక్కదాని లోనే దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వస్తుంది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గోవా కూడా ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాలు. దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా కొబ్బరి ఆధారిత జీవనోపాధిపై ఆధారపడి ఉన్నారు. కొబ్బరి ఉత్పత్తుల ద్వారా భారత దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. కోయిర్ ఉత్పత్తులు, కొబ్బరి నూనె, ఎండు కొబ్బరి, కొబ్బరి నీటితో తయారైన పానీయాలు, హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎగుమతుల్లో ప్రధాన భాగం. కేవలం కోయిర్ ఉత్ప త్తుల ద్వారానే 2022–23 ఆర్థిక సంవత్సరంలో సుమారు 4,340 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయి. ఈ పరిశ్రమలో లక్షలాది మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. అయితే కొబ్బరి పరిశ్రమకు సవాళ్లు తక్కువ కావు. దేశ వ్యాప్తంగా పంటలో 30 శాతం చెట్లు వయసు పైబడినవే. దిగుబడి తగ్గిపోవడం సహజం. కొత్తగా నాటే మొక్కలకు ప్రోత్సాహక పథకాలు అవసరం. కొబ్బరి చెట్లకు రూట్ విల్ట్, బ్లాక్ హెడ్, కీటకాల దాడి వంటి వ్యాధులు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. మార్కెటింగ్ సౌకర్యాల లేమి, శ్రామికుల కొరత రైతుల సమస్యలలో ముఖ్యమైనవి. ఒక చెట్టుపైకి ఎక్కి కాయలు కోయగల నైపుణ్యం కలిగిన శ్రామికులు రోజురోజుకూ తగ్గిపోతున్నారు. దీంతో రైతులు అధిక ఖర్చులు పెట్టాల్సి వస్తోంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం ఈ సమస్యలను గుర్తించడానికి, వాటి పరిష్కార మార్గాలను చర్చించడానికి ఒక మంచి వేదిక. ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన థీమ్ ప్రకటించి రైతుల ఆదాయాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు, సాంకేతికత వినియోగం, మార్కెట్ విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారిస్తారు. కొబ్బరి పరిశ్రమ భవిష్యత్తు స్థిరంగా ఉండాలంటే పంట సంరక్షణ, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. ఇది జీవనానికి, ఆర్థికాభివృద్ధికి, ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. కోట్లాది మంది రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, ఈ వనరును భావి తరాలకు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతి మనకు ప్రసాదించిన ఈ కల్ప వృక్షాన్ని కాపాడు కోవడం ద్వారానే గ్రామీణాభివృద్ధి, స్థిరమైన జీవన విధానం సాధ్యమవుతుంది.

**ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహిస్తారు. జీవన వృక్షం అని ప్రసిద్ధి చెందిన కొబ్బరి చెట్టు ప్రాధాన్యతను చాటడం, దాని ఆధారంగా జీవనోపాధి సాగిస్తున్న కోట్లాది మంది రైతుల కృషిని గుర్తించడం, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడడం ఈ దినోత్సవం వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఆసియా పసిఫిక్ కొబ్బరి సమాజం అనే అంతర్జాతీయ సంస్థ 1999లో స్థాపించ బడింది. దీనిని పురస్కరించుకుని 2009లో మొదటి.సారిగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపు కున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది సెప్టెంబర్ 2న దీన్ని గుర్తుగా పాటిస్తున్నారు. ఈ సంస్థలో ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన 18 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. కొబ్బరి పంట ఉత్పత్తి, వినియోగం, అంతర్జాతీయ మార్కెట్ విస్తరణ, రైతుల ఆదాయాభివృద్ధి లక్ష్యాలతో ఈ వేదిక ఏర్పడింది.**



**రామ కిష్టయ్య సంగన భట్ల**
**- 9440585494**

# తాటి బెల్లంతో ఆరోగ్యం



**మార్కెట్‌లో మనకు బెల్లం రకరకాల రూపాల్లో లభిస్తుందన్న విషయం తెలిసిందే. కొత్త బెల్లం, పాత బెల్లం అని సాధారణంగా రెండు రకాలుగా బెల్లాన్ని విక్రయిస్తారు. ఇది రుచి, పోషకాలలో తేడాలను కలిగి ఉంటుంది. అయితే సాధారణ బెల్లం మాత్రమే కాకుండా ప్రస్తుతం తాటి బెల్లంకు కూడా డిమాండ్ పెరిగింది. చాలా మంది దీన్ని వాడేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. తాటిబెల్లాన్ని చాలా మంది చక్కెర, బెల్లంకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నారు. దీన్ని వాడడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. తాటి బెల్లం సాధారణ బెల్లం కన్నా అధిక మొత్తంలో పోషకాలను కలిగి ఉంటుంది. చక్కెర కన్నా కూడా దీన్ని ఎంతో ఆరోగ్యవంతమైనదిగా పోషకాహార నిపుణులు చెబుతున్నారు. తాటిబెల్లంలో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కనుక మనకు అనేక పోషకాలు లభిస్తాయి.**

**రక్తం తయారయ్యేందుకు..** తాటిబెల్లంలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ముఖ్యంగా ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ బెల్లంలో పొటాషియం, మెగ్నిషియం, క్యాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. బీపీని నియంత్రిస్తాయి. అందువల్ల హైబీపీ ఉన్నవారు ఈ బెల్లాన్ని తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. తాటి బెల్లాన్ని తింటే జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతుంది. రోజూ భోజనం చేశాక చిన్న తాటి బెల్లం ముక్కను తింటుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. తాటి బెల్లం తినడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. మలబద్దకం నుంచి సైతం బయట పడవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..** తాటిబెల్లంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధులను తగ్గిస్తుంది. తాటిబెల్లం తినడం వల్ల దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని అల్లం లేదా మిరియాల పొడితో తింటే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. శ్వాసకోశ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా గొంతు నొప్పి తగ్గుతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. తాటి బెల్లాన్ని ఉదయం తింటే రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. చురుగ్గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. శరీరానికి శక్తి అందుతూనే ఉంటుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసే వారికి ఈ బెల్లం ఎంతగానో మేలు చేస్తుంది.

**డయాబెటిస్ ఉన్నవారు తినవచ్చా..?** తాటిబెల్లం మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తుంది. కానీ దీన్ని మోతాదులోనే తినాల్సి ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ బెల్లాన్ని తినవచ్చు. తాటి బెల్లాన్ని తాటి చెట్టు నుంచి తీసిన రసంతో తయారు చేస్తారు. దీని తయారీలో ప్రాసెసింగ్ చాలా తక్కువగా ఉంటుంది. కనుక చక్కెర, బెల్లంతో పోలిస్తే తాటిబెల్లం ఇంకా ఆరోగ్యకరమైనదని చెప్పవచ్చు. తాటి బెల్లంలో ఐరన్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులను తగ్గిస్తాయి. తాటి బెల్లం ముదురు గోధుమ రంగులో ఉంటుంది. దీని గ్లైసిమిక్ ఇండెక్స్ విలువ తక్కువగానే ఉంటుంది. అయినప్పటికీ షుగర్ ఉన్నవారు వైద్యుల సూచనతో దీన్ని తినాల్సి ఉంటుంది.

# చిలగడదుంప క్యాప్సికం కూర

**వలసిన పదార్థాలు:**
చిలగడదుంపలు: పావు కిలో, క్యాప్సికం: మూడు (మీడియం సైజువి), నూనె: టేబుల్ స్పూన్, పోపు దినుసులు: స్పూను, ఎండు మిరపకాయలు: రెండు పసుపు: చిటికెడు, చింతపండు: ఉసిరికాయంత పరిమాణం, బెల్లం: చిన్న ముక్క (ఇష్టాన్ని బట్టి) కారం: ఒక స్పూను, ఉప్పు: తగినంత

**తయారీ విధానం...** ముందుగా చిగలడదుంపల్ని శుభ్రంగా కడిగి, గుండ్రంగా అరంగుళం ముక్కల చొప్పున తరిగి పక్కకు పెట్టుకోవాలి. క్యాప్సికంను కూడా మరీ చిన్నా పెద్దా కాకుండా మోస్తరు ముక్కలుగా చేసి ఉంచుకోవాలి. చింతపండును చిన్న గిన్నెలోకి తీసుకుని కాసిన్ని వేన్నీళ్లు పోసి నాననివ్వాలి. ఈ లోపు పొయ్యి మీద బాణలి పెట్టి అందులో నూనె వేసి పోపు పెట్టాలి. చివర్లో ఎండు మిరపకాయల్ని తుంచేసి అవి కూడా చిటపటలాడాక ముందుగా చిలగడదుంప ముక్కల్ని వేసుకోవాలి. వాటి మీద కొద్దిగా నీళ్లు చల్లి మూత పెట్టి కాసేపు మగ్గనివ్వాలి. తర్వాత క్యాప్సికం ముక్కల్ని కూడా జోడించాలి. ఇందులో పసుపు, ఉప్పు, చింత పండు రసం, పులుపూ తీపీ కలగలిసిన



కూరలు ఇష్టపడే వాళ్లయితే చిన్న బెల్లం ముక్క కూడా వేసి బాగా కలియబెట్టాలి. చివర్లో రుచికి సరిపడేంత కారం కూడా జోడించి రెండు నిమిషాలుంచి స్టవ్ ఆపేయాలి. రొట్టెలతో కలిపి తినేందుకు తియ్యతియ్యగా పుల్లపుల్లగా ఉండే ఈ కూర భలే రుచిగా ఉంటుంది.

నినాదం మార్కెట్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 600 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో మార్కెట్లు పుంజుకున్నాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 2.7శాతం పెరగడంతో మార్కెట్‌కు దన్నుగా నిలిచింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ సెన్సెక్స్ 79,828.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 79,818.38 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 80,406.84 పాయింట్లకు చేరింది. చివరకు 554.84 పాయింట్ల లాభంతో 80,364.49 వద్ద ముగిసింది. నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్ద స్థిరపడింది.
ట్రేడింగ్‌లో దాదాపు 2,681 షేర్లు లాభపడగా.. 1,320 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, హీరో మోటార్స్, ఐచర్ మోటార్స్ లాభపడగా.. సన్ ఫార్మా, ఐటీసీ, హెచ్‌యూఎల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో 2.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆ తర్వాత కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 2.2 శాతం పెరిగాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్-క్యాప్ సూచీ 1.7 శాతం పెరిగాయి. ఐటీ, మెటల్, ఎనర్జీ, ఆయిల్, గ్యాస్ సూచీలు ఒక్కొ క్కటి 1.3శాతం నుంచి 1.6 శాతానికి పైగా పెరిగాయి. బ్యాంకులు, ఫై నాన్షియల్ సూచీలు మోస్తరు లాభాలను నమోదు చేశాయి. మరోవైపు ఎఫ్‌ఎంసీజీ ఫ్లాట్‌గా ముగిసింది. ఫార్మా, మీడియా స్వల్పంగా పతనమైంది.

**యూపీఐ సరికొత్త రికార్డ్.. 2వేల కోట్లు దాటిన లావాదేవీలు**

మన దేశంలో యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కిరాణా దుకాణంలో చిన్న వస్తువుల్ని కొనుగోలు చేయాలన్నా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. దాంతో ఒక్క ఆగస్టు నెలలోనే ఈ లావాదేవీలు 20 బిలియన్లు (రెండు వేల కోట్లు) దాటాయి. వాటిద్వారా రూ.24.85 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. అయితే జులైతో పోల్చుకుంటే ఆ మొత్తం కాస్త తగ్గింది. గత నెలలో బదిలీ అయిన మొత్తం రూ.25.08 లక్షల కోట్లుగా ఉంది. ఇక, లావాదేవీల పరంగా చూసుకుంటే.. గత ఏడాది ఆగస్టుతో పోల్చితే 33 శాతం వృద్ధి నమోదైంది. ఈ రికార్డు స్థాయి లావాదేవీలకు పండగ సీజన్ కూడా కలిసొచ్చింది. ఆగస్టు 2న ఒక్కరోజే 700 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. యూపీఐ చరిత్రలో ఆ మార్కు దాటడం అదే తొలిసారి. మళ్లీ ఆ వెంటనే ఇంకోరోజు 721 మిలియన్ల లావాదేవీలు రికార్డు కావడం విశేషం. ఇక ప్రభుత్వం ఒక్కరోజే రూ.100 కోట్ల లావాదేవీలను లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని వచ్చే ఏడాదికల్లా సాధించొచ్చని అంచనాలున్నాయి. ఇదిలాఉంటే.. ప్రస్తుతం యూపీఐ పై లావాదేవీల ఛార్జీలు విధించే ప్రతిపాదనేదీ లేదని ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ వెల్లడించారు.

పీటర్ నవారో 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను

# తప్పుపట్టిన హర్దీప్ సింగ్ పూరీ



**రష్యా చమురుతో లాభాలు లేవన్న కేంద్రమంత్రి..!**

వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో.. ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా కాలం ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా ఉందని.. యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు.. లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని.. దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన ఓ వ్యాసంలో పేర్కొన్నారు. 'ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారతదేశం రష్యన్ చమురు దిగుమతి ఒక శాతం నుంచి 40శాతం పెరిగింది. ఎందుకంటే పాశ్చాత్య దేశాలు రష్యాపై విధించిన ఆంక్షల తర్వాత.. భారతదేశం భారీ తగ్గింపుతో చమురును తీసుకుంటుంది. భారత్ చౌకగా ఇంధనాన్ని పొందుతుంది' అంటూ ట్రంప్ పరిపాలన విమర్శించింది. రష్యన్ చమురును శుద్ధి చేసి యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేసి భారత్ లాభాలను ఆర్జిస్తోందని ఆరోపించింది. అయితే, పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్.. రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'యుద్ధ యంత్రం'కి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని పూరి పేర్కొన్నారు. G-7, యూరోపియన్ యూనియన్ రష్యన్ చమురుపై ధరల పరిమితి వ్యవస్థను విధించాయని, ఇది చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు. భారతదేశం ఏ నియమాలను ఉల్లంఘించలేదని, కానీ ప్రపంచ మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు ధరలు పెరుగకుండా నిరోధించిందన్నారు. బ్రోకరేజ్ సంస్థ CLSA ఇటీవల ఇచ్చిన నివేదికను ఉటంకిస్తూ.. భారత్ రష్యన్ చమురు దిగుమతిని ఆపివేస్తే.. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 నుంచి 100 డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. రష్యన్ చమురు కొనుగోలుదారులు పరిమితంగా ఉన్నందున, భారత్ ఉపసంహరించుకోవడం వల్ల ప్రపంచ సరఫరా ఒక శాతం తగ్గవచ్చని.. ఇది ధరలు, ద్రవ్యోల్బణం రెండింటినీ పెంచుతుందని.. దశాబ్దాలుగా భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తి ఎగుమతిదారుగా ఉందని.. శుద్ధి సంస్థలు ప్రపంచవ్యాప్తంగా చమురును ప్రాసెస్ చేస్తాయని పూరి అన్నారు. ఎగుమతులు సరఫరా గొలుసును కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు. రష్యా నుంచి చమురు నిషేధం తర్వాత.. యూరప్ కూడా భారతదేశం నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నది. భారతదేశ ఎగుమతి, శుద్ధి మార్జిన్లలో పెద్ద మార్పు లేదని.. కాబట్టి లాభాల ప్రశ్నే తలెత్తలేదన్నారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రపంచ ధరలు పెరిగిన సమయంలో భారత్ తన పౌరులకు ఉపశమనం కలిగించడానికి అనేక చర్యలు తీసుకుందని పూరీ స్పష్టం చేశారు.

చిన్న స్వీట్ షాప్‌కు

# రూ.141 కోట్ల ట్యాక్స్ నోటీస్





చిన్న స్వీట్ షాప్ నిర్వహిస్తున్న ఓ చిరువ్యాపారికి ఏకంగా రూ.141 కోట్ల పన్ను నోటీస్ జారీ అయ్యింది. దాంతో ఆ షాప్ ఓనర్ షాక్‌కు గుర య్యాడు. ఈ ఘటన ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జరిగింది.
యూపీలోని బులంద్‌షహర్ ప్రాంతం లో ఓ చిన్న స్వీట్ దుకాణం నడుపుతున్న సుధీర్ అనే వ్యక్తికి రూ.141 కోట్లకు పైగా అమ్మకాలపై ఆదాయపు పన్ను విభాగం అధికారుల నుంచి వచ్చిన నోటీసు చూసి కంగుతిన్నాడు.
వెంటనే పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీసి ఫిర్యాదు చేశాడు. తనకు సంబంధంలేని కంపెనీ అమ్మకాలపై 2022 లో కూడా సీజీఎస్టీ కార్యాలయం నుంచి పన్ను నోటీస్ అందిందని, ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని అప్పుడే పన్ను విభాగ అధికారులకు వివరించానని తెలిపాడు. మళ్లీ జూలై 10న తాను రూ.141 కోట్ల అమ్మకాలు చేసినట్లు మరో నోటీస్ వచ్చిందన్నాడు. ఆ నోటీస్‌లో తన పేరు, చిరునామా, పాన్ నంబర్ ఉండటమే కాకుం డా.. తాను ఢిల్లీలో ఆరు కంపెనీలను నడుపుతున్నట్లు ఉందని చెప్పాడు. అయితే దీనిపై బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కొందరు ఆర్థిక, సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలు తెరవడానికి, షెల్ కంపెనీలను సృష్టించడానికి, రుణాలు పొందడానికి లేదా పన్నులు ఎగవేసేందుకు ఎవరైనా మరొక వ్యక్తి పాన్ వివరాలను చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తుంటారని అధికారులు వెల్లడించారు. ఇటువంటి మోసాలు పన్ను నోటీసులు వచ్చినప్పుడో లేదంటే రికవరీ కాల్స్ వచ్చినప్పుడో బయటపడుతుందని చెప్పారు. కాబట్టి ప్రజలు తమ పాన్‌కార్డు వివరాలను బయటి వ్యక్తులతో పంచుకోవద్దని, తమ క్రెడిట్ నివేదికలను క్రమం తప్ప కుండా తనిఖీ చేసుకుంటూ ఉండాలని సూచిం చారు. పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయడం వల్ల ఇలాంటి మోసాలను చాలావరకు అరికట్టవచ్చని సూచించారు. ఇదిలావుంటే ఇటీవల ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ పారిశుద్ధ్య కార్మికుడికి కూడా రూ.34 కోట్ల అమ్మకాలపై పన్ను చెల్లించాలని నోటీసులు అందాయి. దాంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# ఆల్‌టైమ్ గరిష్ఠానికి బంగారం, వెండి ధరలు..!

**తులం ఏకంగా రూ.1.5లక్షలు..!**

బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సెప్టెంబర్ ఒకటిన పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ.1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని.. ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది అంటే జనవరి ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది. గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ.1,05,880 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది. వాస్తవానికి గతవారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ట్రంప్ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను కోర్టు తప్పుపట్టింది. ట్రంప్ అధ్యక్ష అధికారులను దుర్వినియోగం చేశారని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు కోర్టు అక్టోబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. ఆ క్రమంలో డాలర్ బలహీనపడింది. పెట్టుబడిదారులు బంగారం కొనుగోళ్లపై ఆసక్తి చూపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రణాళిక, వాణిజ్య యుద్ధం భయం కారణంగా పెట్టుబడిదారులు బంగారం సురక్షితంగా



ఉంటుందని భావించి కొనుగోలు చేస్తున్నారని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి పతనం కూడా బంగారం పెరగడానికి కూడా మారడానికి ప్రధాన కారణం. మరో వైపు చైనా, రష్యా వంటి దేశాలు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఈ కారణంగా మార్కెట్లో బంగారం డిమాండ్ పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియకపోవడంతో అస్థిరత కారణంగా పెద్ద ఎత్తున బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, సెప్టెంబర్ 1 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలో మౌలిక కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ కాలనీ, 9.5 లక్షల రూపాయలతో గ్రీన్ హిల్స్ కాలనీలో 13 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి లైన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దశల వారీగా డివిజన్ ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హమాలి శ్రీను, కుంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి



**మహేశ్వరం, సెప్టెంబర్ 1 (నినాదం):** సరస్వతి నగర కాలనీ క్రింద నేల కొల్పిన వినాయక మండపం వద్ద కాలనీ అధ్యక్షులు అయిన ఆర్ మేఘా రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది ఇట్టి అన్న వితరణ దాతలు కరుణ లక్ష్మారెడ్డి దంపతులు. అదేవిధంగా ఇ సంవత్సరం వినాయక విగ్రహ దాత అయిన పద్మ సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అయిన మధుసూదన్ రావ్,చక్రం చారి, ప్రేమ్ కుమార్ (ప్రేమ్) ,జీవన్ గౌడ్, రామ్ గౌడ్, లింగం గౌడ్ దయాకర్ గౌడ్, శ్రీనివాస్ రావు, వాసుదేవ్ రావు, శంకర్ రావ్, వెంకట స్వామి రావ్, యాదయ్యగౌడ్,శివ,మురళీ,రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి,కృష్ణ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గోవింద్ రెడ్డి, నర్సరెడ్డి, కృష్ణ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శివలింగం, అప్పు,నారాయణ,రవి , ఉమేష్ మరియు కాలనీ వాసులు అందరూ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం):** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్, అయోధ్య నగర్, గార్డెన్ బస్తీలలో వినాయక మండపాలను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ హాజరై వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, బిజిలి సాంబయ్య,బాలరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, బాలు, ధన్రాజ్, శ్రీనివాస్,అచ్చిబాబు, శరభయ్య కుత్బుల్లాపూర్ గార్డెన్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల హరి వేణుగోపాల్,సలహాదారులు ఘనబోయిన నర్సింగ్ రావు, ఉప్పల హరి, సభ్యులు సురేష్, రాజేష్, రమేష్. అయోధ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, రమేష్, భాస్కర్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**వికారాబాద్, సెప్టెంబర్ 1(నినాదం ):** కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారానికి నిరసనగా జిల్లా కేంద్రం లో సోమవారం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భం గా జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి అయిన ఖర్చు 94 వేల కోట్లలోపే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకులు లక్ష కోట్లు అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రైతులు యూరియా కోసం రోడ్లెక్కి నిరసనలు చేస్తున్నా, కాంగ్రెస్ మాత్రం ప్రజల సమస్యలను పక్కన పెట్టి అసెంబ్లీలో అవాస్తవ ఆరోపణలతో కాళేశ్వరం పేరుతో రాజకీయం చేస్తున్నారని ప్రజలను ఆరోపించారు. రైతులకు మద్దతుగా నిలిచిన వారిపై మర్పల్లి, వికారాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, “ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శుభప్రదపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి

### ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు 88 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో హరిప్రియ



వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో డివిజన్ అభివృద్ధి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 1( నినాదం):** ప్రజల సహకారంతో అల్వాల్ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. 15 లక్షల వ్యయంతో కూడిన నవకల కేంద్రం రోడ్డు వద్ద స్టాగ్ నేషన్ పాయింట్) రోడ్డుకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆమె మాట్లాడుతూ అల్వాల్ డివిజన్ ను ఆదర్శవంతమైనదిగ తీర్చిదిద్ది అగ్రగామిలో ఉండే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ వరుణ్ దేవ్ ,చందు రహమత్ ఖాన్, ఆరిఫ్ స్థానికులు రఘునాథ రెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐడీ ఐ3 సిరీస్-6లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

### జెఎన్ఎఎఫ్ఎయూలో నిర్వహించిన ఐఐఐడీ



**జిన్నారం/పటాన్‌చెరు, సెప్టెంబర్ 01 (నినాదం):** ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ) ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ) హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ3 సిరీస్-6లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాదు చుట్టుపక్కలున్న ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిపుణులను ఓ వేదిక మీదకు తీసుకొచ్చి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఈ వేదిక దోహదపడింది. ప్రముఖ అభ్యాసకులతో ప్రత్యక్ష పరస్పర చర్య ద్వారా వర్ధమాన ఆర్కిటెక్టులు, డిజైనర్లలోని డిజైన్ ప్రక్రియ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా ఐ3 సిరిస్-6ను నిర్వహించారు. బొమ్మారెడ్డి శ్రీధర్ రెడ్డి, మేఘనా దులాని గెహెన్వర్, మానస దేవభక్తునితో సహా ప్రముఖ ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. సమకాలీన డిజైన్ సవాళ్లు, వినూత్న పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమం, వక్తలతో విద్యార్థులు సన్నిహితంగా సంభాషించడానికి, వృత్తిపై లోతైన దృక్పథాలను పొందేందుకు వీలు కల్పించింది. గీతం తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. స్నిగ్ధ రాయ్ విద్యార్థులను సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 10-12 ఆర్కిటెక్చర్, డిజైన్ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న ఆలోచనలు, అభ్యాసాలకు ఇదో వేదికగా తోడ్పడడమే గాక, ఔత్సాహిక ఆర్కిటెక్టులలో ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్, సహకార అభ్యాసానికి బాటలు వేసిన ఓ సుసంపన్నమైన అనుభవంగా మిగిలింది.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేపట్టాలి

### రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా సోమవారం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్ ఈ సేవ గ్రౌండ్ వద్ద, ప్రగతి నగర్, హనుమాన్ నగర్, మాదాపూర్ డివిజన్ చంద్రానాయక్ తాండా, హఫీజ్ పేట్ డివిజన్ సాగర్ సంఘం సొసైటీ వద్ద, హఫీజ్ పేట్ గ్రామం, చందా నగర్ డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ, లింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ తుల్జాభవానీ ఆలయం వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద స్థానిక కాలనీల ప్రజలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రవికుమార్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా అయన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఆహ్వానించిన స్థానిక కాలనీ నాయకులకు, అసోసియేషన్ వారికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నిమర్జన కార్యక్రమ సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహించాలని అసోసియేషన్ సభ్యులను, స్థానిక ప్రజలకు ఆయన సూచించారు.

## మాకు వేతనాలు ఇవ్వండి మహాప్రభో



**వికారాబాద్, సెప్టెంబర్ 1(నినాదం ):** మోడల్ స్కూల్ల ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ సోమవారం సిబ్బంది జిల్లా కలెక్టర్ ప్రతక్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు, ఫిజికల్ డైరెక్టర్లు( పిడిలు లు), అటెండర్లు, వాచ్మెన్లకు 776 గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. దీంతో కుటుంబాలు గడవక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతునమన్నారు. నిజానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనికి తగిన సమాన వేతనం కూడా ఇవ్వకపోవడంతో శ్రమదోపిడీకి లోనవుతున్నామని అన్నారు. ఇప్పటికే చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ సాగిస్తున్న ఈ సిబ్బంది, జీతాలు కూడా ఆరు నెలలుగా రాకపోవడం ఎంతవరకు సమచితమని వారు విచారం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1 నుండి జీతాలు అందేవరకు స్కూల్కు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేయాలని వారు నిర్ణయించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్ వీప్



**వికారాబాద్, సెప్టెంబర్ 1(నినాదం):** జిల్లా పరిధిలోని యాలాల్ మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తల్లి తాళ్లపల్లి సరోజనమ్మ మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి సోమవారం తాండూర్ పట్టణంలోని వాసవి కాలని లోని వారి నివాసానికి వెళ్లి సరోజన్నమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, బీదర్ రాజశేఖర్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో స్థల కేటాయింపుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**అల్వాల్, సెప్టెంబర్ 1 ( నినాదం):** మల్కాజ్గిరి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం రాష్ట్ర ఐ.టి., ఇండస్ట్రీస్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ను అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మల్కాజ్గిరి నియోజకవర్గంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్న నేపథ్యంలో, వివాహాలు, కర్మకాండలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక సమగ్ర బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం అవసరమని వారు వివరించారు. ఈ స్థల కేటాయింపు ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే హితవు చెప్పారు. ఈ విజ్ఞప్తిని మంత్రి సానుకూలంగా స్వీకరించి, తక్షణమే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గారికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా, తెలంగాణ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి, శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ సమాజం సంక్షేమం పట్ల ఆయన చూపిన శ్రద్ధకు సంఘం తరపున ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, కార్యదర్శి మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ల నియామకం

### నూతన కోఆర్డినేటర్లను సన్మానించిన ఎమ్మెల్యే



**చేవెళ్ళ సెప్టెంబర్ 01(నినాదం):** రంగారెడ్డి జిల్లా పరిధిలో నియోజకవర్గ (అసంబ్లీ) మండల మున్సిపల్ స్థాయి యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కో కో ఆర్డినేటర్లను నియమించారు. చేవెళ్ల అసెంబ్లీ కోఆర్డినేటర్ గా పూల గుర్ల మహేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మండల కోఆర్డినేటర్ గా ఆలూరు గ్రామానికి చెందిన నగలట వెంకటేష్, కో కో ఆర్డినేటర్ గా పైండ్ల ప్రశాంత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సోమవారం చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్కారి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మల్గరీ జనార్ధన్ రెడ్డి , చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతీ కృష్ణారెడ్డి , చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజఆగి రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ సమతవెంకట్ రెడ్డి , ముడిమ్యాల్ పిఎసిఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మండల్ ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పడాల ప్రభాకర్ గారు , మాజీ సర్పంచ్ పలుగుట్ట నర్సింలు గారు ,కుమ్మర పండు ,మిరజాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య గారు ,మార్కెట్ డైరెక్టర్ మల్లేష్ , రావేందర్ గౌడ్, జి బూచి రెడ్డి, చాన్ పాషా , ఎం రావేందర్ రెడ్డి , ఎం సుధాకర్ రెడ్డి , నరేందర్ గౌడ్ , మల్గరీ లక్ష్మణ్ రెడ్డి , డి ప్రతాప్ రెడ్డి , మల్గరీ రామ్ రెడ్డి , తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక ఉత్సవాల్లో నవీన ఆదర్శ విద్యార్థులు



**కొడంగల్, సెప్టెంబర్ 01 (నినాదం):** కొడంగల్ పట్టణంలోని లాహోటి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేసి కాలనీ వాసులను అబ్బురపరిచారు. అంతకు ముందు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులకు పున్నంచంద్ లాహోటి చేతుల మీద బహుమతులు ప్రధానం చేశారు.

## గణేష్ ఉత్సవాల్లో ఏసిపి మట్టయ్యకు ఘన సన్మానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 1 (నినాదం):** సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ మట్టయ్య, సీఐ నర్సింహ నేతృత్వంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబుల్ సింగ్, ఆశిష్ పండిట్ అంటో, సునీల్ అంటో, సునీల్ బిడియన్ నాయకులు అభిమానులు తో మర్యాద పూర్వకంగా కలిసి గణేష్ ఉత్సవాల సందర్భంగా స్థానిక భక్తులతో కలిసి ఏసిపి సీఐ లకు శాలువతో ఘనంగా సన్మానించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను ఆస్వాదించారు. ఉత్సవాల వైభవం, సంతోష భరిత వాతావరణం, మరియు పోలీసుల సమర్థత సుల్తాన్ బజార్ డివిజన్ పోలీసుల సేవలను మరింత ప్రత్యేకంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, శాంతి భద్రత పరిరక్షణ ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



**చేవెళ్ళ సెప్టెంబర్ 01(నినాదం):** ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యుడు రామస్వామి అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ళ మండల పరిధిలోని న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని 240 సర్వే నెంబర్లు గల 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మార్వో కృష్ణయ్య మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి మాట్లాడుతూ రామన్నగూడెం న్యలాట సింగప్పగూడెం గ్రామాలలో చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేవు 240 సర్వే నెంబర్ లో ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో కొంతమంది నిరుపేదలకు ప్లాట్లు చేసి ఇచ్చారు కానీ కొంతమంది భూ బకాసురులు ఆ భూమిని కబ్జా చేశారు కొంతమంది రాజకీయ నాయకులు ప్లాట్లను క్రయవిక్రయాలు చేశారు కాబట్టి ప్రభుత్వము అధికారులు చొరవ తీసుకొని కబ్జాకు గురి అయిన ప్లాట్లను ఆ గ్రామాలలో ఉండే నిరుపేదల అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ ఎన్ ఎఫ్ ఐ డబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీతా పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ రామన్నగూడెం గ్రామ శాఖ కార్యదర్శి పాపయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ నాన్చేరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**కొడంగల్, సెప్టెంబర్,01(నినాదం):** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం బొంరాస్ పేట్ మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీస్ ,జడ్పీహెచ్ఎస్ రేగాడిమైలారం పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిందని అందువల్ల ఈ నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానానికి సంబంధించిన పిఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు సీపీఎస్ విధానం ను రద్దు చేసి.. పాతపెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి సీమ పర్వీన్,మమత,సుభాష్ చంద్రబోస్,శ్యామలయ్య, సుధా,రతన్ రాజు విద్యావతి, వెంకటయ్య (పిఈటి) తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను నిర్బంధించడం దుర్మార్గం

### ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలి

### సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. ఉన్నికృష్ణన్,

### ఎం. రేవతి కళ్యాణి కార్యదర్శి



**అల్వాల్, సెప్టెంబర్ 1( నినాదం):** మల్కాజిగిరి, అల్వాల్, చెరపల్లి, కేసర్ పి.హెచ్.సి.పరిధిలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నా మని, తమది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుం టున్న కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కా రం కోసం ఉద్యమిస్తున్న ఆశా వర్కర్లను నిర్బందించడం దుర్మార్గమని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతికళ్యాణి అగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం . రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశావర్కర్లు తమ హక్కుల కోసం సెప్టెంబర్1న చలో హైదరా బాద్ కార్యక్రమానికి పోతారనే నేపంతో ఆశా లను ఆదివారం , సోమవారం పోలీస్ స్టేషన్లకు తీసుకొచ్చి హైదరాబాద్ కు పోమని లేటర్లు రాయించు కుని సంతకాలు పెట్టించుకుంటూ భయభ్రాం తులకు గురిచేయడం సరైందికాదన్నారు. అక్ర మ అరెస్టు, నిర్భాంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ప్రభుత్వానికి ఆశావర్కర్లంటే అంత భయం ఉంటే వెంటనే వారి సమస్యల తో పాటు డిమాండ్లను పరిష్కరించాలని అలాగే వారికి ప్రతినెల రూ.18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. పనిభారం తగ్గించి పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. ఆశావ ర్కర్లు పనిచేయడం లేదని పారితోషికాలు తగ్గించాలనే వ్యతిరేక విధానాన్ని రాష్ట్ర ప్రభు త్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం ఫిక్స్ వేతనంతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతలు కల్పించాలన్నారు. 2021జూలై నుంచి డిసెంబర్ వరకు 6నెఎలల పీఆర్సీ, ఏరియల్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టులో డైరెక్ట్ గా పదోన్నతులు కల్పించాలన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం కేసు సిబిఐకి అప్పగించడంతో బిఆర్ఎస్‌లో వణుకు



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణకు సీబీఐ కి అప్పజెప్పడంతో బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని ఎలాగైనా ప్రజలను గందరగోళం లో పడేయాలని డ్రామాలకు తెర లేపారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మానేర్ డ్యాం నీళ్లు తీసుకొచ్చి కాళేశ్వరం జలాలు అంటూ అమరవీరుల స్తూపం పై నీళ్లు చల్లి అమరవీరులను అవమానపరిచారని అందుకే అమర వీరుల స్తూపానికి పాలాభిషేకం చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ అన్ని ఆధారాలు బయట పెట్టిందని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మిగితా బ్యారేజీలు లింక్ కెనాల్ లలో కూడా నాసిరకం నాణ్యత లోపం ఉందని స్పష్టంగా పేర్కొన్నదని నరేందర్ రెడ్డి అన్నారు. ఇన్నాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆహా ఓహో అని పొగడిన బీఆర్ఎస్ నాయకులకు అవినీతి బండారం బయటపడుతుండడంతో డ్రామాలు మొదలుపెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్ని డ్రామాలు చేసినా చివరకు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జైలుకు వెళ్ళక తప్పదని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్,వెన్న రాజమల్లయ్య, దండి రవీందర్, అక్బర్ అలీ,సలీం,కుర్ర పోచయ్య, వంగల విద్యాసాగర్,ఎండి చాంద్ పాషా,నెల్లి నరేష్, బషీర్, మహమ్మద్ భారీ,షభానా మహ మ్మద్, అస్థాపురంరమేష్,కుంభాల రాజ్ కుమార్, ముల్కల కవిత,షెహెన్న,అస్థాపురం తిరుమల, సుదర్శన్,ఎల్లారెడ్డి, కిరణ్ రెడ్డి,లింగమూర్తి,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం):** సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి పాఠశాలలను ఖాళీగా ఉన్న స్థానిక ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఖాళీగా ఉన్న సప్తగిరి కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఆధునీకరించారు. ఈ భవనంలో సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ భవనాన్ని పరిశీలించారు. ఆధునీకీకరణ పూర్తి పనులు పూర్తయినందున వెంటనే అద్దె భవనంలో కొనసాగుతున్న సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఆదేశించారు. విశాలంగా ఉన్న ఈ భవనంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, శుక్రవారం సభ నిర్వహించాలని సూచించారు.

# పెన్షన్ భిక్ష కాదు పెన్షన్ ఉద్యోగుల హక్కు


**ప్రజల రక్షణ చూసేది ఉద్యోగులు వారి రక్షణ చూసేది ప్రభుత్వం కావాలి**

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 1 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ సంఘం ఇచ్చినటువంటి పిలుపు మేరకు సోమవారం రోజున స్థానిక కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లం దరూ పెన్షన్ విద్రోహక దినం సందర్భంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నల్ల టీ షర్టు ధరించి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సుమారుగా 200 మంది ఉద్యోగులతో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పెన్షన్ విద్రోహ దినం సంద ర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం. పెన్షన్ అనేది భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు అని 30,35 సంవత్సరాలు ప్రజలకు సేవ చేసిన తర్వాత వృద్ధాప్యంలో వారికి ఇచ్చే పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం కాదని ఒక సాం ఘిక భద్రత చర్యని దీనిని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా స్పష్టంగా గుర్తించిందని పేర్కొన్నారు. ఆ తీర్పును ప్రభుత్వాలు గౌరవించాల్సిన బాధ్యత తప్పకుండా ఉందని తెలియచేసారు. ఒకసారి శాసన సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనవారికి జీవితకాలం పెన్షన్ లభిస్తోందని. మేము దానిని స్వాగతిస్తున్నామని అయితే, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించే వారే ప్రభుత్వ ఉద్యోగులని ప్రజల ఆరోగ్యం కాపాడేది విషజ్వరాలు విస్తరించినప్పుడు, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను రక్షించేది ఉద్యోగ ఉపాధ్యాయులేనని అలాంటి ఉద్యోగస్తులను కాపాడటం ప్రభుత్వ కర్త వ్యమని. దురదృష్ట వశాత్తూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల జీవితం బజారున పడిటమే కాకా. దాచుకున్న డబ్బుల కోసం, మెడికల్ బిల్లుల కోసం, జిపిఎఫ్ బిల్లుల కోసం, పదవీ విరమణ తర్వాతి పెన్షన్ బిల్లుల కోసం, హెల్త్ కార్డుల కోసం, పిఆర్సి కోసం ఉద్యోగులు ధర్నాలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని ఇక ఇదే పరిస్థితి కొనసాగితే, రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని. రేపు ప్రజలకు ఏమైనా ఇబ్బందు లు కలిగితే, దానికి పూర్తి బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంటుందని అన్నారు. ఉద్యో గులవి గొంతెమ్మ కోరికలేమీ కాదని ఉద్యో గుల హక్కులు పరిరక్షించండని పెన్షన్‌ను పునరుద్ధరించండని. ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేయకుండా కాపాడండని. ఎందు కంటే, ప్రజల రక్షణ చూసేది ఉద్యోగులని వారి రక్షణ చూసేది ప్రభుత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ రోజుల్లో ఉద్యోగులను అవినీతిపరులుగా చిత్రీకరిస్తున్నారని. ఎవరో ఒకరు అవినీతికి పాల్పడితే, అందరిపై అవినీతి ముద్ర వేయడం సరైంది కాదనివ అలా అవినీతి చేసిన వారికి అవినీతి నిరోధక శాఖ ఉందని వారు కచ్చితంగా నేరస్థులను శిక్షించాలని. కానీ మొత్తం ప్రభుత్వ ఉద్యోగులపై చెడు ముద్ర వేయడం సరైనది కాదని. అదేవిధంగా అటెండెన్స్ విషయంలో బయోమెట్రిక్, ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్‌లతో ఉద్యోగులను అవవమానవరుస్తున్నారని. ఉద్యోగులు పనిగంటలతో సంబంధం లేకుండా ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేస్తున్నారని ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితులు, జ్వరాలు, కరోనా సమయంలో, అలాగే సంక్షేమ పథకాల అమలులో నిరంతరం పనిచేస్తున్నాం. అలాంటి మమ్మల్ని గడియారాలతో కొలవడం అవమానమని వారు అభిప్రాయ పడ్డారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ టిఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల కేశవరెడ్డి వేల దాసరి లింగయ్య టీచర్ల సంఘం నాయకులు రఘు శంకర్ రెడ్డి రవీంద్ర చారి కరుణాకర్ రెడ్డి టీఎన్జీవోల సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామీ రాగి శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్ ఇరుమల్ల శారద సబితా రవీందర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రాజేష్ భరద్వాజ్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ గోవిందపతి శ్రీనివాస్ అజ్గరుద్దీన్ రమేష్ గౌడ్ వెలిచాల సుమంత్ రావు కరుణాకర్ లవకుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా జనవేని శ్రీనివాస్



**హుస్నాబాద్ సెప్టెంబర్ 1 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడు....... చేతుల మీదుగా తీసుకున్న జనవేని శ్రీనివాస్. టిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ముదిరాజులు అణచివేయబడుతున్నారు అని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కూడా ముదిరాజులను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారాన్ని చేజిక్కించుకొని ముదిరాజ్ జాతికి న్యాయం చేయడం లేదు అని బీసీ డి నుండి ముదిరాజులను బిసి ఏకు మార్చేంతవరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పోరాడుతూనే ఉంటుంది అని పార్టీలకు అతీతంగా ముదిరాజులు ఈ పోరాటంలో పాల్గొని మన హక్కులను సాధించుకోవాలి అని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్,బోయిని దేవరాజ్, అశోక్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ ముదిరాజ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, జిల్లా వైస్ చైర్మన్ పేసరు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కీసర సంపత్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్ ముదిరాజ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడల రమేష్ ముదిరాజ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పోలు సంపత్ ముదిరాజ్ అక్కన్నపేట మండల అధ్యక్షులు కాశబోయిన రవి ముదిరాజ్ పాల్గొన్నారు

## రాజీ మార్గమే రాచ మార్గం

**లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోండి**

**కేశవపట్నం ఎస్ ఐ శేఖర్ రెడ్డి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం) :** సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే లోక్ అదాలత్‌లో పరిష్కరించదగ్గ కేసుల లో ఇది వర్గాల వారు తమ కేసు లను పరిష్కరించుకోవాలని కేశవ పట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రాజీ మార్గమే రాచ మార్గమని క్షణిక ఆవేశంలో ఒకరిపై ఒకరు పెట్టుకున్న కేసులలో ఇరు వర్గాల వారు మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని అప్పుడు ఇద్దరు గెలిచినట్టే అని వారు పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 19వ తేదీ వరకు లోక్ అదాలత్ లో తమ కేసులను పరిష్కరించు కోదలచిన వారు పోలీస్ స్టేషన్కు వచ్చి మమ్మల్ని సంప్రదిస్తే వారికి సరైన సూచనలు సలహాలు అందిస్తామని వారు తెలిపారు. క్షణికావేశంలో చేసిన పొరపాటుకు కేసులు నమోదు కావడం వల్ల ఎన్నో కుటుంబాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి విలువైన కాలాన్ని వృధా చేసుకుంటున్నారని ఇలాంటి సదవకాశాన్ని ఉపయోగించుకొని కక్షిదారులు తమ కేసులను సామరస్యంతో పరిష్కరించుకుంటే కేసులు కొట్టి వేయబడతాయని విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని ఈ అవకాశాన్ని లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యే కేసులలో వీలైనంతవరకు రాజీ కుదుర్చుకుంటే ఇరు వర్గాలకు లాభదాయకంగా ఉంటుందని ఎస్సై తెలిపారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణ అమలును మరిచిన ప్రభుత్వాలు




**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన పాత పెన్షన్ పునరుద్ధరణ అమలు విషయాన్ని తుంగలో తొక్కి యూనిఫైడ్ పెన్షన్ అనే కొత్త పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చి ఉద్యోగులను మభ్యపెడుతుందని అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ శ్రవణ్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌పీఎస్ పథకం కింద దేశవ్యాప్తంగా కేవలం 33 వేల మంది ఉద్యోగులు మాత్రమే చేరారని, ఈ పథకం మరింత ఆర్థిక నష్టం ఉద్యోగికి చేసే విధంగా ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ఆర్థిక సామాజిక భద్రత ఇవ్వని భరోసా లేని ఎన్ పి ఎస్ యు పి ఎస్ పెన్షన్ పథకాలను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవడం కోసం సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన తెలపడం జరిగిందని వెల్లడించారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం):** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలంటూ టీజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి ఉపాధ్యా యులు నిరసన వ్యక్తం చేశారు. జమ్మికుంట మండల వనరుల కేంద్రం ఎదుట ఉపాధ్యాయ సంఘాల నాయకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న అప్పటి కేంద్ర ప్రభుత్వం ఓ పిఎస్‌ను రద్దుచేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము నో అమలులోకి తీసుకొని వచ్చి కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు పెన్షన్ పథకము లేకపోవడం వలన ఆ కుటుంబాలు రిటైర్మెంట్ తర్వాత సామాజిక భద్రత లేకుండా ఆర్థికంగా క్షీణించబోతున్నారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఐదు సంవత్సరాలు ఉన్న ఎమ్మెల్యే ఎంపీలకు పూర్తి పెన్షన్ పథకం వర్తించి 30 సంవ త్సరాల నుంచి ఉద్యోగ సర్వీస్‌ను అందిస్తున్న ఉద్యోగులకు పెన్షన్ పథకం అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ,విష్ణుమూర్తి, నాగరాజు, సరిత ,సమ్మయ్య తిరుపతి ,శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాలతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలనను ఆపేసి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగద అన్నారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల ప్రకారం.. నేడు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కరీంనగర్ లోయర్ మానేరు నది నుండి కాళేశ్వరం జలాలను సేకరించారు. అనంతరం అక్కడనుండి నేరుగా మార్కెట్ రోడ్ లో గల అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని అమరవీరుల స్తూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ జై జై కేసీఆర్.. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్నమ్మ అనిల్ కుమార్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరదాయనని తెలంగాణ ప్రజల రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ దురుద్దేశంతోనే కెసిఆర్ పేరును అప్రతిష్ఠపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేవలం రెండు పిల్లర్లో మాత్రమే పగుళ్లు వచ్చాయని.. వాటిని మరమ్మతులు చేపట్టకుండా.. ఒకసారి విజిలెన్స్ కమిషన్ ఇంకోసారి ఎన్డిఎస్ఏ అని, ఘోష కమిటీలని.. అనేక కమిటీల కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించి కాళేశ్వరం ప్రాజెక్టును అపవిత్రం చేశారని. ఇలాంటి చర్యల ద్వారా తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని వారి ఆత్మలు శాంతించాలని తెలంగాణ అమరవీరుల స్తూపాలకు .కాళేశ్వరం నీళ్లతో జిల్లా అభిషేకం చేసినట్లు తెలిపారు. ప్రభువు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారులకు వస్తుందని. వచ్చిన వెంటనే ప్రాజెక్టును మరమ్మతులు చేసి తెలంగాణ రైతన్న కు నీళ్ల అందిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను ఆపి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి దిశగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత – మహేష్ గౌడ్ , కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ లు జంగిలి ఐలెందర్ యాదవ్ , గందె మాధవి మహేష్ , కోల సంపత్ రెడ్డి, వొడ్నాల రాజు , నారదాసు వసంతరావు, మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ , దిండిగాల మహేష్, కర్ర సూర్య శేఖర్ , నేతి రవివర్మ, చీటీ రాజేందర్ రావు , మైనారిటీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరి మోహన్, ఆరె రవి గౌడ్, గంటల రేణుక, కర్రె పావని, చేతి చంద్ర శేఖర్, అఫ్రోజ్, ఒడ్నాల శ్రీహరి, లింగం పల్లి సత్యం, తదితరులు పాల్గొన్నారు .

## అనుమతి లేని అక్రమ కట్టడాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 1(నినాదం):** వావిలాల్లపల్లి లోని గౌరిశెట్టి వెంకటయ్య మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్. బీఈడీ కాలేజ్, గౌరిశెట్టి వెంకటయ్య కాంప్లెక్స్ భావనలు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేసిన భవనలపై విచారణ జరిపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు సోమవారం రోజున ప్రజావాణిలో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1340 సర్వే నెంబర్ లో గౌరిశెట్టి వెంకటయ్య పేరుతో ఇరువైపులా చాల పెద్ద, పెద్ద భావనలు నిర్మించి. 23 సెంటర్లు నిర్మించారు సెట్ బ్యాక్ లేకుండా రహదారికి ఆనుకుని నిర్మాణం షట్లర్స్ ను అద్దెకిచ్చారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా గౌరిశెట్టి వెంకటయ్య కాంప్లెక్స్ పేరుతో అనేక బిల్డింగులు షెట్లర్ లతో పాటు ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన యజమానిపై కేసు నమోదు చేసి కాంప్లెక్స్ ను కుల్చివేయాలి. నగర పాలక సంస్థ నుండి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా కాంప్లెక్స్ నిర్మించి రహదారికి షట్లర్ సెట్ బ్యాక్ ఇవ్వకుండా షటర్లు నిర్మించి అద్దెకిచ్చారని వెంటనే ప్రత్యేక అధికారిని ఏర్పాటుచేసి గౌరిశెట్టి కాంప్లెక్స్ పైన, గౌరిశెట్టి మెమోరియల్ బీఈడీ కాలేజ్ బిల్డింగ్ పైన విచారణ చేపట్టి అనుమతి లేని బిల్డింగ్లను కూల్చివేయాలని బీఈడి కాలేజ్ పర్మిషన్లు రద్దు చేయించాలని ఈ పత్రం ద్వారా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్. ముత్యం అశోక్ రెడ్డి.కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి ఏర్పాటు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం):** జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల పరిధిలోని సమస్యల పై బాధితులు ఎవరైనా సరే ప్రజావాణి కార్యక్రమంలో వారి సమస్యను పరిష్కరించుకోవడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దరఖాస్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. గత మూడు వారాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## వినాయకుడికి విశిష్ట పూజలు



**వెల్గటూర్,సెప్టెంబర్01(నినాదం న్యూస్):** వినాయక నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా మండలంలో ఎక్కడ చూసిన గణనాథుని స్మరణ వినిపిస్తోంది. నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు,భక్తులు ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. మండలంలో నవరాత్రుల పూజలు అట్టహాసంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో పలు మండపాల వద్ద కుంకుమ పూజలు, 108 నైవేద్యాలు, అన్నదానాలు, భజన సంకీర్తన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భక్తజనుల పూజలు అభిషేకాలతో గణనాథుడు దేధీప్యమానంగా వెలుగొందుతున్నాడు.

## పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం):** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు సోమవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ, చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యా పించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్మనోద్దీన్ మహమూత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నల్ల బ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన**



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ ను రద్దు చేయాలని అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. ఎస్. ఓదెలు కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలను ధరించి కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ పెన్షన్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. ఎస్. ఓదెలు కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్, స్టాఫ్ సెక్రెటరీ జి. గణేష్, అకాడమిక్ కో- ఆర్డినేటర్ డా.కే రాజేంద్రం, మహిళా స్టాఫ్ సెక్రెటరీ డా. కే. మాధవి, ఉమాకిరణ్, రాజకుమార్, కిరణ్ కుమార్, డా. ఎంబాడి రవి, ఎల్. రవీందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, రఘు, మహేందర్, ప్రశాంతి, శ్రీలత, గౌరమ్మ, రమాదేవి, పి. సుష్మా, పి. రవి ప్రకాశ్, ప్రశాంత్, శివకృష్ణ, సాయికుమార్, అరుణ్ రాజ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# "స్థానిక" సమరం.. రసవత్తరం

**అభ్యర్థి గుణగణాలే ముఖ్యం : జనం**

**రిజర్వేషన్లపై ఆశావహుల ఉత్కంఠ**

**బరిలో నిలిచి గెలిచేది ఎవరో?**

**ఎన్నికల్లో గెలుపునకు అన్ని పార్టీల వ్యూహాలు**



**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి అధికార పార్టీ సిద్ధంగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో కొన్ని స్థానాలకు పోటాపోటీ నెలకొంది. కొన్ని స్థానాల్లో అధికార, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు అభ్యర్థుల కొరత కనబడుతుంది. అన్నిచోట్ల అభ్యర్థులు ఉన్నప్పటికీ రిజర్వేషన్ సహకరించకపోతే అభ్యర్థుల విషయంలో అన్ని పార్టీలకు ఆందోళన తప్పేలా లేదు.

**సుపరి పాలకుల వైపే ప్రజల మొగ్గు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే రాజకీయ పార్టీల కంటే కూడా అభ్యర్థి గుణగణాలు ముఖ్యం కానున్నాయి. పార్టీ సపోర్ట్ ఉన్నప్పటికీ మంచి అభ్యర్థిని గెలిపించుకోవాలని గ్రామాలలో ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు .అవినీతి మచ్చలేని నాయకుల కోసం ఈసారి యువత తమ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నది. ప్రలోభాలకు డబ్బులకు లొంగకుండా నిజాయితీతో కూడిన పరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలు డిసైడ్ అయి ఉన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. బీజేపీ ఉన్నప్పటికీ అది మూడో స్థానానికి పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే పట్టణ ప్రాంతాల్లో కమలం పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు వచ్చేసరికి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తర్వాతే ఆ పార్టీ నిలబడుతుంది. బీజేపీ నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ అభ్యర్థి పోటీ చేయాలనుకున్న కచ్చితంగా ఆయనకు ఈటల రాజేందర్ వర్గం అండగా నిలబడితేనే.. గెలుపు సాధ్యమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈటల వస్తాడా? గెలిపించుకుంటాడా? అనేది చూడాల్సి ఉంటుంది.

**సంక్షేమంతోనే గెలుపు**

రెండు మూడు రోజుల్లో రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటిస్తే.. ఆశావాహులు మరింత ఉత్సాహంతో తమ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటీసి ఎన్నికలకు ఈసారి పార్టీలకు అతీతంగా మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన నాయకులకు ఈసారి ఎక్కువ శాతం మందికి స్థానిక ఎన్నికల్లో గెలవాలంటే కొంచెం కష్టంగానే ఉంటుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.. కాబట్టి వారు నిలబెట్టిన అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ప్రభుత్వం 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తుందని నియోజకవర్గంలోని నాయకులు ఎదురుచూస్తున్నారు. బీసీలకు కనుక అత్యధిక సీట్లు అధికార పార్టీ కేటాయిస్తే.. కాంగ్రెస్ కు మరింత బలం చేకూరే అవకాశం కనబడుతుంది. ఏది ఏమైనా పార్టీలకు అతీతంగా వ్యక్తిని చూసి ఓట్లు వేద్దాం అని యువత, మేధావులు, విద్యావంతులు వేచి చూస్తున్నారు.

# గంజాయి మాదకద్రవ్యాల ఉత్పత్తిపై నిఘా పెట్టాలి

## వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం):** వనపర్తి జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల నుండి నివేదిక తీసుకోవడంతో పాటు బాధ్యతలను అప్పగించారు. మాదక ద్రవ్యాల సరఫరాపై పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్ లు, పాన్ షాప్ లు, వైన్ షాపులలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టాలని అబ్కారీ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని కళాశాలల్లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలంగా మార్చి ప్రతి నెల మొదటి శుక్రవారం యాంటీ డ్రగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.డిఎస్పీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో 6 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఇందులో వనపర్తి పట్టణంలో 2, గోపాల్ పేట మండల పరిధిలో 2, పెబ్బేరులో 2 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాలు మాదక ద్రవ్యాలను సులువుగా గుర్తిస్తున్నాయని, వీటి సహాయంతో అనుమానం ఉన్న ప్రతిచోట తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అనుమానం వస్తే కళాశాలల్లో ను శునకాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ తల్లి పాదాలు కడిగిన బీఆర్ఎస్ నాయకులు



**ఎల్కతుర్తి, సెప్టెంబర్1(నినాదం):** మండలంలోని జిలుగుల గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటితో తెలంగాణ తల్లి విగ్రహం కడిగారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై పొంతన లేని మాటలు మాట్లాడుతూ అపహాస్యం చేస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ గారు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించారు. రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయించాల్సింది పోయి ఆ నీటిని ఎలా వాడుకోవాలనే అవగాహన లేకుండా ఇన్ని రోజులు నీటితో ప్రాజెక్టులు నింపకుండా సముద్రంలో వృధాగా వదిలేశారు అసమర్థత ప్రభుత్వానికి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవగాహన రహిత మాటలు మాట్లాడకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి జిలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్ సీనియర్ నాయకులు దుగ్యానికి సమ్మయ్య చెవుల కొమురయ్య వేముల శ్రీనివాస్ వేముల సమ్మయ్య బోయినపల్లి దేవేందర్రావు బాబురావు పెద్ది తిరుపతిరెడ్డి రవి యాదవ్ కుక్కల చంద్రయ్య రాజయ్య తవటం తిరుపతి తంగేళ్ల శ్రీనివాస్ బండి రమేష్ గూటం సమ్మి రెడ్డి ఘనబోయిన రాజు కుక్కల రాజు దొంతి కృష్ణ రెడ్డి శ్రీపతి సంపత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రానున్న రోజుల్లో వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన రిటైర్డ్ అయిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలు అత్యంత కఠినమైనవేనని, కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులను విజయవంతంగా నిర్వహించారన్నారు. పదవీ విరమణ తర్వాత మీ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన ఆర్ఎస్ఐ వి.సురేందర్ రెడ్డి, ఏఎస్ఐ ఎ. మహేందర్ఎం ఏఆర్ హెచ్‌సీ .డి. తాజుద్దీన్‌లను ఘనంగా సన్మానించి, వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ సార్ ,అడ్మిన్ ఆర్ఐ రత్నం, ఆపరేషన్ ఆర్ఐ నగేష్, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, రిటైర్డ్ సిబ్బంది కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# వీధికుక్కలపై విస్తృత ప్రచారం కల్పించండి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ (నినాదం):** పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో వీధి కుక్కల పై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు.సోమవారం ఆమె సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్ డి ఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని ,దీనిద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందని, అలాగే విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. దీంతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వీధి కుక్కల వల్ల కలిగే నష్టాలు, వీధి కుక్కల స్టెరిలైజేషన్,వాక్సినేషన్, దత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గతవారం దేవరకొండ డివిజన్లో వీధి కుక్కల వ్యాక్సినేషన్ ,దత్తత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆమె దేవరకొండ డివిజన్ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని అభినందించారు. ఇదేవిధంగా అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్కల వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్, కుక్కలను దత్తత తీసుకునే విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందుకుగాను కుక్కల ప్రేమికులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో "ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం " ఏర్పాటుకు తక్షణమే అంచనాలను రూపొందించి ప్రణాళిక తయారు చేసి పంపించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. పంచాయతీ శాఖ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మున్సిపల్ అధికారులతో అనుసంధానం చేసుకొని కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్,దత్తతలకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదే శించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల పరిశీలనలో వెనుకబడిన తహసిల్దారులు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఆర్డీవోలకు పంపించాలని, నల్గొండ, చండూరు ,మిర్యాలగూడ ,దేవరకొండ ఆర్డీవోలు వారితో ఉన్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ ద్వారా డిఆర్ఓ పంపించాలని చెప్పారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులున్నారు.

# జర్నలిస్టు ఫ్యామిలీలకు.. రాయితీపై వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్‌కు టిఎస్‌జేయు వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు,కార్పోరేట్ ఆస్పత్రులు,డయోగ్నస్టిక్స్ సెంటర్ లలో 50శాతం రాయితీపై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ టిఎస్ జేయు(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జిల్లా నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ అహర్నిశలు ప్రజాసేవకు పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరుగని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే చాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి అన్ని ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రులతో పాటు డయోగ్నస్టిక్స్ సెంటర్లలో 50శాతం రాయితీతో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి, గట్టు రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, బొచ్చు భూపాల్, బొల్లెపెల్లి జగన్, మారపెల్లి చంద్రమౌళి, యాంసాని రాజు, ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 1 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణికి మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రికి వినతి



**నర్సంపేట సెప్టెంబర్ 1 (నినాదం):** నెక్కొండను మున్సిపాలిటీగా మార్చాలని జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి టీపీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లోనే ఏకైక రైల్వే స్టేషన్ ఉన్న మండలమన్నారు.వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలం నెక్కొండ అయినప్పటికీ నెక్కొండ పట్టణం మున్సిపాలిటీ కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని హైదరాబాదులో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రతిపాదనలు పంపిన నెక్కొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ని ఒప్పించి ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరామని రంజిత్ రెడ్డి తెలిపారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**మహబూబాబాద్ సెప్టెంబర్ 1(నినాదం):** సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ నూతన భవనాలను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్డీవో కృష్ణవేణి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, డాక్టర్ శ్రీనివాస్, ఆర్అండ్బి ఈఈ భీమ్లా నాయక్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

# 10న మండల స్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడోత్సవాలు




**మహాముత్తారం, సెప్టెంబర్ 01(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా మండల కన్వీనర్ కొంకెర జ్యోతి తెలిపారు. ఈ క్రీడా పోటీలకి అండర్ 14 అండర్ 17 వయస్సు గల బాల బాలికలు పాల్గొని క్రీడోత్సవాలని విజయవంతం చేయాలన్నారు. బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ,ఖో ఖో ఆటలు నిర్వహించ బడతాయని, క్రీడోత్సవ నిర్వహణ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి, మహాముత్తారం, మీనాజీపేట, ములుగుపల్లి కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సతీష్ ప్రకాష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత

## ఘణపురం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే తెలంగాణలో యూరియా కొరత ఏర్పడిందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కారణం కాదని ఘనపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆరోపించారు. యూరియా కోసం సోమవారం ఘణపురం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం భవనం పైనుంచి దుంకి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనపై ఆయన స్పందించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3 నెలల నుంచి యూరియా కొరత ఉందని ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని, దీంతో రైతుల రోడ్లపైకి రావాల్సి వస్తుందన్నారు. తన జిల్లాకు సరిపడా యూరియాను తరలించి మిగతా జిల్లాల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతులకు యూరియా సరఫరా అందక పోవడంతో మనస్తాపం చెందిన ఘనపురం మండల కేంద్రానికి చెందిన యువ రైతు బిక్కి కేశవులు మనస్థాపం చెంది పిఎసిఎస్ కార్యాలయం భవనం పైనుంచి దుంకి ఆత్మహత్య చేసుకుంటున్న దృశ్యం ఘనపురంలో జరిగడం దురదృష్టకరమన్నారు. యూరియా కోసం రైతులు భార్యాబిడ్డలను వదులుకొని ప్రాణాలకు తెగించి పోరాడాల్సి వస్తున్నా రైతుల ఇబ్బంది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు కళ్ళకు కనిపించడం లేదని, తన సొంత నియోజకవర్గంలోని యూరియా కోసం రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర మంతట యూరియా ఉందని మేకపోతు గాంభీర్యం, ప్రగల్భాలు మంత్రులు పలుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను అందించాలని గణనాథుడిని వేడుకుంటున్నానని చెప్పారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠీ



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నినాదం) :** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగం గా ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30 ,రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ , ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.


# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 1(నినాదం):** పత్తి దిగుమతులపై 11% సుంకాలను ఎత్తివేసే నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 3న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందనిఎస్ కె ఎం జిల్లా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ పిలుపు నిచ్చారు.సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం వీరగోని శంకరయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ర పెద్దారపు రమేష్,జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు,సోమిడి శ్రీనివాస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, మైదం పాణి ఓదెల రాజన్న, ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందన్నారు.రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత11సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో, మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుడిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

# అక్రమపట్టాలు రద్దు చేయాలి





## గిరిజన రైతులకు న్యాయం చేయాలి

## కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అనేక ఏండ్ల క్రితం ప్రభుత్వం కేటాయించిన భూమిలో అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దు చేసి గిరిజన హరిజనులకు న్యాయం చేయాలని నిమ్మగూడెం గిరిజన రైతులు కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిమ్మగూడెం రైతులు ధర్నా చేశారు. మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో 1956 సంవత్సరంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి 900 ఎకరాలు కేటాయించగా గిరిజనులు, హరిజనులు, బలహీన వర్గాల చెందినవారు సాగు చేసుకుని జీవించారన్నారు. ఆ కాలంలో సర్వేయర్ జగన్నాథ రావు నిజామాబాద్‌కు చెందిన అటవీశాఖ అధికారి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియకుండా, వారి బంధువుల పేర్ల మీద 600 ఎకరాలు పట్టాలు చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగలేదని, అక్రమంగా చేసుకున్న దొరల పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న గిరిజన, హరిజన, బలహీన వర్గాల చెందిన వారికి పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కలెక్టరేట్ ముట్టడించడంతో ఉద్రిక్త పరిస్థితిలు ఏర్పడ్డాయి. పోలీసులు అడ్డుకొని రైతులను కలెక్టర్ కు కలిపించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, ఆదివాసి సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లాల కో కన్వీనర్ ఐత బాపు , మాజీ సర్పంచ్ హట్కర్ తారాబాయి, కందెల సమ్మక్క, తడన్ల దాసు, హట్కర్ కిషన్, వాంకుడోత్ రాజారాం, ఆవుల రాజేందర్, జాడి రాజేష్, ఆరిగిళ్ల కవిత పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమ పూజ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 1(నినాదం):**
సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామం లో యువ చైతన్య యూత్ వినాయక మండలి గ ణపతి మండపం వద్ద వేద బ్రాహ్మణులు పారుపల్లి అభిషేక్ శర్మ వేదమంత్రాల మహోత్సాహంగా మ హిళలు కుంకుమ పూజ నిర్వహించారు.మహిళ లు అధిక సంఖ్యలోపాల్గొని వా రిని దర్శించుకొని పూజలు చేసుకున్నారు.సంప్ర దాయ పద్ధతిలో మంగళహారతులు ఇచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వా హకులు మాట్లాడుతూ, కుంకుమపూజ అనేది మ హిళల ఆధ్యాత్మిక శ్రద్ధను, ఐక్యతను ప్రతిబింబి చే పవిత్ర ఆచారంగాతి ఇంట్లో శాంతి,ఆనందం, ఐ శ్వర్యం కలగాలని గణపతి ఆశీస్సులు అందించా లని కోరుకుంటున్నాం అని తెలిపారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ వినాయక మిత్ర మండలి నిర్వాహకులతో పాటు మహిళా భక్తులు, యువ కులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### ఫిజియోథెరపీ డాక్టర్ ఆరే సతీష్ బాబు

### ఘనంగా 4 వ వార్షికోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 01(నినాదం):**
శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలనివిగ్రహ నిర్వాహకుడు ఫిజి యోథెరపీ డా క్టర్ ఆరే సతీష్ బాబుస్వామి వారినీ కోరారు. సోమ వారం సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద నాల్గవ వార్షికోత్సవ వేడుక లు వేద బ్రాహ్మణుడి వే ద మంత్రాల మ హెూత్సవంగానిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీ అభయాం జనేయ స్వామిఆశీస్సులతో ప్రజలందరూఆయురారోగ్యా లతో, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించిన ట్టుతెలిపారు.నాలుగు సంవత్సరాల వార్షికోత్స వం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి కి ప్ర త్యేక పూజలు నిర్వహించామని అన్నారు.

## ఎస్ఐ వేధింపుల నుంచి రక్షించండి

### భూతగాదా కేసులో బెదిరింపులు

### ఎస్పై పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 01(నినాదం):**
కోర్టు పరిధిలో పెండింగులో ఉన్న భూతగాదా కేసులో జోక్యం చేసుకొని తమను వేధింపులకు గురిచేస్తున్న కమాన్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కొట్టె ప్రసాద్ నుండి తమను రక్షించాలని కోరుతు బాధితులు సోమ వారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును పరిశీలించిన అదనపు కలెక్టరు వేణు పెద్దపల్లి డి.సి.పి తో ఫోనులో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా సూచించారు.అనంతరం మీడియాతో బాధిత భార్యాభర్తలు గుమ్మడి హైమావతి-శ్రీనివాస్ మాట్లాడుతూ, కమాన్ పూర్ ఎస్ఐ తమ వ్యతిరేక పార్టీతో కుమ్మక్కై మాకు చెందిన ఆస్తులను బలవంతంగా ఇతరులకు కట్టబెట్టాలని చూస్తున్నాడని వాపోయారు.కేసు న్యాయ స్థానంలో ఉందని చెప్పినప్పటికీ వినకుండా తమపై దౌర్జన్యం చేసి ఇంటికి తాళం వేసాడని కన్నీళ్ళ పర్యాంతమయ్యారు.ఎస్ఐ వేధింపులను భరించలేక ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయగా, నాపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ మరికొంతమందితో కలిసి పొలాన్ని ధ్వంసం చేయించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.తనతో పెట్టుకుంటే కేసుల్లో ఇరికించి జైలుకు పంపిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితులు అదనపు కలెక్టరుకు మొరపెట్టుకున్నారు. తమపొలంలో నిల్వపోసిన ధాన్యాన్ని విక్రయించేలా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవలసినదిగా అధికారులను వారు కోరారు.

# నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ**

**వినాయక నిమజ్జనం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 01 (నినాదం):**
గణేష్ నిమజ్జన ఉత్సవాలను వైభవోపే తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డి.సి.పి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలోని 4 చెరువుల ప్రాంతాల్లో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ,నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా,హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. ప్రశాం త వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు,విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సంద ర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడా నికి వీలు లేదని,మద్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన గజ ఈత గాళ్ళ ను సిద్ధంగా వారిని నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివ రాలు తెలియజేయాలని అన్నారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు. డిసిపి కరుణాకర్ మాట్లాడు తూ, నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నా రు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహా లు,మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జి పై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకో వాలని,విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయ క మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పోరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నా రు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగు నీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రశాంత వాతావర ణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, ఏసిపి లు, సంబం ధిత శాఖల జిల్లా అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే అవాస్తవ ఆరోపణలు

**నిజనిజాలపై చర్చకు సిద్ధం సవాలు విరిసిన మాజీ ఎంపీపీ**

**కొండా శంకర్**



**మంథని సెప్టెంబర్ 1( నినాదం):**
అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎంపీపీ కొండ శంకర్ బీఆర్ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ మండల యువజన అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ లతో కలసి మాజీ ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. నిజ నిజాలు తెలుసుకోకుండా వ్యక్తులపై ఆరోపణలు చేయడం సబబు కాదని వారు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన ఏసీని వాడుకుంటే చూస్తూ ఊరుకోరని, అలాంటిది ప్రభుత్వ ఏసీని వాడుకున్నట్లు ఆరోపణలు చేయడం బిఆర్ఎస్ నాయ కుల అవివేకానికి నిదర్శమని వారు పేర్కొన్నారు. గతంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఒక్క ఏసి మాత్రమే వచ్చిందని, ఒక్క ఎసి ఇప్పటికీ ఎంపీపీ కార్యాలయంలో ఉపయోగంలో ఉందని, ఈ విషయం పైన అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని విలేకరుల సమక్షంలో ఆధారాలు చూపిస్తూ వారు వివరించారు. నిజ నిజాల పైన చర్చకు సిద్ధమని వారు సవాల్ విసిరారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి మెప్పు పొందెందుకు ప్రయత్నం చేయకుండా, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడడం నేర్చుకోవాలని వారు హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్ళిపోతున్నారని గత సంవత్సరం వరదల్లో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకోవాలని వారు సూచించారు. మంథని పాత పెట్రోల్ బంక్ వద్ద బి ఆర్ ఎస్ నాయకులు గణేష్ విగ్రహం పెట్టి యూరియా కోసం రాజకీయం చేశారని విగ్రహాన్ని రోడ్డుపైనే వదిలేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వివరించారని వారు ఆరోపించారు. నాయకులు గుమ్మడి రాజయ్య, బడికల లింగయ్య, ఊదరి లచ్చన్న, జాగిరి సదానందం, తోకల మల్లేష్ పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో గర్రెపల్లి విద్యార్థిని ప్రతిభ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 01(నినాదం):**
మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ క్విజ్ టెస్ట్ లో సుల్తా నాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం లోని జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జె శ్రీనిధి 40 మార్కులకు గాను 32 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలవడం మే కాకుండా ఈనెల 3 తేదీలో జిల్లా స్థాయిలో జరగబోవు టాలెంట్ టెస్ట్ కు ఎంపి కయింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ, తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మండల స్థాయిలో జరిగిన మ్యాస్ అం డ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ జూనియర్ విభాగంలో రెం డో స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీకి ఎంపిక కావడం అభినందనీయమనిఅన్నారు. విద్య అనే ది మనిషిని ప్రగతిపతంలో తీసుకెళ్తుంది అని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దా లని, తమపాఠశాల విద్యార్థులుచదువులోనే కా కుండా ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో ఏ డు విభాగాల్లో పథకాలు గెలుచుకోవడం గర్వ కా రణం అని,తమ పాఠశాలలో ఇటీవలే ప్రతిష్టాత్మ కంగా స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లిని ఏర్పాటు చే శామని , దానిని విద్యార్థులే నడుపుతున్నారని , బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక క్రమశిక్షణను ఒక ప్రణా ళిక బద్దంగా విద్యార్థులకు నేర్పుతున్నామని , ఆ బ్యాంకులో జె శ్రీనిధి క్యాషియర్ గా పనిచేస్తున్న దని అని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్ర మంలో విద్యార్థిని జె శ్రీ నిధి నీ ప్రత్యేకంగా అభి నందించారు.

## లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 01(నినాదం):**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండ లం నరసయ్య పల్లి గ్రామంలో సోమవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపం వద్ద విగ్నేశ్వ రునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు సుమారు 300 మంది గణేశుడి భక్తులకు క్లబ్ ప్రతినిధులతో కలిసి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, తోపాటు జిల్లా 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మి ట్టపల్లి ప్రవీణ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, ఎరబెల్లి సుధీర్ రావు, తమ్మ నవేని సతీష్, దీకొండ భూమేష్, పిట్టల వెంకటేష్, రాయిల్ల నవీన్, తాటిపెల్లి రాజు, కన్నం రమేష్ గౌ డ్ పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

### లండన్‌లో తెలుగు విద్యార్థుల

## వినాయక నిమజ్జనం



**మంథని సెప్టెంబర్ 1 (నినాదం):**
గణపతి నవరాత్రుల సందర్భంగా లండన్ లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థినీ,విద్యార్థులు గత ఆరు రోజులుగా గణపతిని పూజిస్తూ,పూజలు అందుకున్నారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేసి అనంతరం గణపతిని ఊరేగింపుగా నృత్యాలు పాటలు పాడుతూ తీసుకెళ్తూ అందరూ బాగుండాలని గణపతి ని వేడుకుంటూ గణపతి బప్పా మోరయ్య అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కంది అక్షయ్ రెడ్డి, త్రినాధ్, ఆకాష్, చరణ్, కావేరి, సాయి, ప్రేమ్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యకు 108 నైవేద్యాలు



**ధర్మారం సెప్టెంబర్ 1 (నినాదం) :**
మండలంలోని కిలవనపర్తి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా బొజ్జ గణపయ్యకు మాజీ ఎంపిటిసి మోతే సుజాత కనకయ్య ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా పూజలు చేశారు అందులో భాగంగా ఈరోజు 108 ప్రసాదాలతో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోతే సుజాత కనకయ్య, స్నేహ జ్యోతి శైలజ సంధ్య కమల లక్ష్మి కనకమ్మ నరసమ్మ సత్తెమ్మ రామ మమత లక్ష్మీ రాజమ్మ అమృత కవిత పాత సంతోష్ సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**మంథని సెప్టెంబర్ 1 (నినాదం) :**
తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ, టిపిఆర్ ఏంఈఏ కమిటీ పిలుపు మేరకు సోమవారం మంథని పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో భోజన విరామం సమయంలో అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మినిస్ట్రీ రియల్ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రంగు రవి, ఏం.పి.ఓ సంఘం అధ్యక్షుడు అనీల్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సూపర్ డెంట్ సురేష్, అధికారులు నాగరాజు, ప్రసాద్, ఆకాష్, పోచం, సంతోష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పాత్రికేయ కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు



**ధర్మారం సెప్టెంబర్ 1 (నినాదం) :**
మండలంలోని పత్తిపాక గ్రామంలో పాత్రికేయుడు ఏదు ళ్ళ ప్రభాకర్ (కలంనిఘా) తండ్రి అంజయ్య మృతిచెం దగా ఆయన కుటుంబాన్ని మండలంలోని తోటి పాత్రికే య మిత్రులు ఈరోజు పరా మర్శించి తమ వంతు సహాయంగా 7500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు . ఈ కార్యక్రమంలో కళ్లెం స్వామి రెడ్డి కొత్తపల్లి శ్రీనివాస్ సిరిగిరి మల్లేశం వేంపల్లి ప్రవీణ్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తికి 15 యేండ్లు

**గౌడ వీధి మట్టి గణపతి ప్రత్యేక ఆకర్షణ**

**ప్రకృతిని కాపాడడం మనందరి బాధ్యత**

**గౌడ యువసేన**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 01(నినాదం):**
వినాయక చవితి పండుగనుపురస్కరించుకొని గ ణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని గణేష్ యూత్ క్లబ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న గౌడ వీధి మట్టి వినా యకుడు ఒక ప్రత్యేక ఆకర్షణ నిలుస్తోంది. గౌడ యువసేన ఆధ్వ ర్యంలో గౌడ వీధిలోగత 15 యేం డ్ల నుండినిర్వాహకులు మట్టి విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆధు నిక కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారి స్ విగ్రహాలు ఎక్కువగా తయారు చేస్తున్నా వినా యక విగ్రహాలు వాడకుండా, ప్రకృతి స్నేహి భావన తో, పర్యావరణానికి హాని కలగని విధంగా మట్టి వినాయకుడుని నవరాత్రి ఉత్సవాలలో భక్తి శ్రద్ధల తో పూజలు నిర్వహిస్తున్నారు. మట్టితో తయారు చేసిన వినాయ కుడి రూపం ఎంతో అందంగా సహ జంగా ఉండటంతో అందరి ప్రశం సలు అందుకుం టున్నారు.ఈ సందర్భంగా గణేష్ యూత్ క్లబ్ ని ర్వాహకులు మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అనే నినాదంతో మనం ప్రకృతిని కాపా డితేనే భవిష్యత్ తరాలకు మంచి జీ వన వాతావరణం లభిస్తుంది అని తెలిపారు. ర సాయన రంగుల వినాయకులతో పర్యావరణ,జ ల కాలుష్యాన్ని కాపాడేందుకు గౌడ యువసేన ఆ ధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు.15 యేం డ్ల క్రితం నీటి కాలుష్యంతో జీవరాశు లకు హానీ క లుగుతుందని,ప్రతి సంవత్సరం వినాయక చవితి పండగ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకుడి ని పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తున్నామని వెల్లడిం చారు.మట్టి వినాయకులపై ప్రజల్లో చైత న్యం కలగడానికి ప్రతి ఒక్కరూ వినాయక చవితి నవరాత్రి ఉత్స వాల్లో మట్టి విగ్రహాలను పూజించా లని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు నిచ్చా రు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు గౌడ యువసే న కృషిని ప్రశంసిస్తూ, ఇలాంటి మంచి ఆలోచనల తో మరింత మంది రావాలని కోరుకుంటున్నారు.

## ఇసుక లారీ డ్రైవర్ల ఆందోళన

### మంథని-కాటారం రహదారిపై బైఠాయింపు



**మంథని సెప్టెంబర్ 1 (నినాదం):**
ఇసుక క్వారీలో లోడింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఇసుక లారీ డ్రైవర్లు ఆందోళనకు దిగారు. సోమవారం మంథని మండలం అడవిసోమన్ పల్లి వద్ద మంథని-కాటారం ప్రధానరహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇసుకకు దూర ప్రాంతాల నుంచి వస్తే క్వారీ నిర్వాహకులు లోడింగ్ చేయడం లేదని, రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పరదా వెయ్యి రూపాయల నుండి 1200 పెంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. కుటుంబాలను వదిలి రోజుల తరబడి చెట్టు, పుట్ట కింద కాలం వెల్లదీస్తున్నామని, ఇటీవల కురిసిన వర్షాలతో నానా తంటాలు పడ్డామని అన్నారు. లోకల్ లారీలకు ప్రాధాన్యత ఇస్తూ దూర ప్రాంతాల నుంచి వస్తున్నా లారీలను చిన్నచూపు చూస్తున్నారని వారు ఆరోపించారు. క్వారీ యాజమాన్యం, నిర్వాహకులు తమ కష్టాలను,ఇబ్బందులను గుర్తించి తమ లారీలకు లోడింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు..**
మంథని పట్టణంలో ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ప్రధాన అంబేద్కర్ చౌరస్తాలో రైతులు ధర్నాకు దిగారు. రైతులు యూరియా కోసం రోజు ఎరువుల దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నామని వాపోయారు. రైతులకు వెంటనే ప్రభుత్వం సరిపడా యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ధర్నాతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. చౌరస్తాకు రెండు వైపులా భారీ వాహనాలు రోడ్డుపై నిలిచాయి. దీంతో మంథని ఎస్ఐ డి రమేష్ అక్కడికి చేరుకొని రైతులకు నచ్చే చెప్పి అందరికీ యూరియా బస్తాలు అందే విధంగా చర్య లు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## కరెంట్ షాక్‌తో జాలరి మృతి



**ధర్మారం సెప్టెంబర్ 1 (నినాదం) :**
మండలంలోని గోపాలరావు పేట గ్రామానికి చెందిన మేకల రవి చేపల వేటకై వెళ్లి చేపల కోసం కరెంటు తీగను అమర్చి నా క్రమంలో అదే కరెంటు తీగ కుడికాలుకు తాకడంతో అక్కడికక్కడే చనిపోయాడని మృతుడి భార్య సునీత దరఖా స్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ తండాకు నిధులు



**హుస్నాబాద్/ అక్కన్న పేట్ సెప్టెంబర్ 1 (నినాదం):**
అక్కన్నపేట మం డలం నూతన గ్రామపంచా యతీ సేవాలాల్ మహారాజ్ తం డాకు 20 లక్షల రూ పా య ల తో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, అధికారులతో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బిక్షపతి, ఎంపీఓ మోహన్ నాయక్, పంచాయతీ కార్య దర్శి రాము, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు నాయక్ లతో పాటు తండావాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేసిన బిఆర్ఎస్‌వి నాయకులు



**చెన్నూర్ సెప్టెంబర్ 1 (నినాదం):**
టిఆర్ఎస్ అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు మాజీ చెన్నూర్ శాసనసభ్యులు డా బాల్క సుమన్ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారం సరస్వతీ బ్యారేజ్ పైన జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్నటువంటి సమస్యలు నా తెలంగాణ రాష్ట్రంలో ఉండొద్దు అని గొప్ప అలోచన చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు కాగానే రైతులు సంతోషంగా ఉండాలి పంటలు సంమృద్ధిగా పండాలి, సస్యశామలం చేసేందుకు, తెలంగాణ లోని ప్రతి బీడు భూమి చివరి మడి వరకు తడి అందించడానికి ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించాలి అనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు,ఈ ప్రాజెక్టు ద్వారా యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 1 లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించి రైతుల కష్టాలు దూరం చేసిన రైతుబంధవుడు కేసీఆర్ గారు అని అలాగే నల్గొండ ఫ్లోరైడ్ బాధితులకు తాగు నీరు అందించి ఫ్లోరైడ్ సమస్యను దూరం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం జరిగింది. అలాంటి గొప్ప కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు అబద్ద ప్రచారాలు చేస్తూ తెలంగాణా ప్రజలకు మాయ మాటలు చెప్తూ కేసీఆర్ పార్టీని బదునం చేయాలని కుట్రలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు ఇప్పటికి అయిన ఈ కర్కశత్వ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు మాటలు అసత్య ప్రచారాలు మానుకొని తెలంగాణ ప్రజలకు నీరు అందించాలి అని పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ అధ్యక్షులు నాయబ్,సినియర్ నాయకులు అసంపెల్లి సంపత్ కుమార్,ప్రశాంత్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ రాయమల్లు, నాయకులు రాజుకుమార్ యాదవ్, బాపు నాయక్,రమేష్,చకినారపు అజయ్,చెన్నూరి ప్రసాద్,మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు....

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 01(నినాదం):**
సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీని నెరవేర్చి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలవాలని టిజిఈ జేఏసీ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో టిజిఈ జేఏసీ చైర్మన్ ఎల్. రాజశేఖర్, సెక్రటరీ జనరల్ అహ్మద్ ఒమర్ హుస్సేన్, కో చైర్మెన్లు శాంతి కుమారి, అబ్దుల్ ఖమర్, పోషన్న, తుకారాం, శశిధర్, తోటాజి, నవీన్ రెడ్డి, జయదేవ్ అబ్రహం, మినహాజ్, అలీ, కరుణాకర్ గౌడ్, అఖిల్, కృష్ణ, వైస్ చైర్మన్ లు ఉషన్న, మాణిక్ రావు, సదాశివ్, రియాజ్ అలీ, టీజీఈ జేఏసీ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడి పిలుపుతో మృత్యువును జయించిన వీరాభిమాని

## నిరంజన్ రెడ్డి సమయస్ఫూర్తిని కొనియాడిన కుటుంబ సభ్యులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం)** చనిపోయాడు అనుకున్న వ్యక్తి లేచి కూచున్న సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. వనపర్తికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమ కారుడు. ఉద్యమంలో మాజీమంత్రి నిరంజన్‌రెడ్డితోకలిసి పనిచేశాడు. ఈ క్రమంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి రమేష్ వీరాభిమానిగా మారాడు. నిరంజన్‌రెడ్డిపై ఉన్న అభిమానానికి గుర్తుగా తన రెండు ఎదలపై సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఫొటో పేరును పచ్చ బొట్టుగా పొడిపించుకున్నాడు. హైదరాబాద్ లో ఉండే తైలం రమేష్ వనపర్తికి వచ్చి ఆదివారం ఉదయం అస్వస్థతకు గురయ్యాడు. ఉలుకు పలుకు లేకుండా పడి ఉండటంతో మరణించాడని భావించారు. ఆదివారం సాయంత్రం అంతిమ సంస్కారాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పడుకొబెట్టి పూలమాలలువేశారు.

దహన సంస్కా రాల కోసం డబ్బులు ఇచ్చేశారు. విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి తైలం రమేష్‌ను కడ చూపు చూసేందుకు ఇంటికి వెళ్ళారు. పూలమాల వేసేందుకు నిరంజన్‌రెడ్డి ముందుకు వంగటంతో బాడీలో కదలిక ఉన్నట్లు గుర్తించారు. రమేష్... రమేష్ అంటూ గట్టిగా పిలవటంతో మరింతగా కదలాడు. వెంటనే ఆస్పత్రికి

తరలించగా రమేష్ బతికి బయటపడ్డారు. నిరంజన్‌రెడ్డి సమయస్ఫూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించండి

## మున్సిపల్ కమిషనర్, ఏఈకు వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 1(నినాదం):** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని బలరాం నగర్,సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌రోడ్డులో నెలకొన ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు సోమవారం మున్సిపల్ కమిష నర్, ఏఈలకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూఏండ్లు గడుస్తున్న కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ నుంచి సమీప గ్రామమైన కుర్మిద్ద గ్రామా నికి రహదారి ఉండడంతో గ్రామస్తులు ప్రతినిత్యం ఈ రోడ్డుపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయినా అధికా రుల సమన్వయ లోపంతో ఏళ్లు గడుస్తున్న రోడ్డును పట్టిం చుకునే నాధుడే లేరని వారు వాపోయారు. కిలోమీటర్ మేర గుంతల రోడ్డులో అవస్థల ప్రయాణం ఆయాసంగా మారిందన్నారు. ఈరోడ్డు 8 గ్రామాలను కలుపుతుందని, వర్షం పడితే ఈ రోడ్డు, కాలనీలు చిత్తడిగా మారి భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు. తాత్కాలిక మరమ్మతులైన చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విన్నపించుకున్నారు. కాలనీలో మౌలిక వసతులు లేక కాలనీవాసులం అను నిత్యం సమస్యలతో సతమవుతున్న మన్నారు. ఏండ్లు గడు స్తున్నాయే తప్ప సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఈ కాలనీలో దాదాపు 40 ఇండ్లు ఉంటాయన్నారు. కాలనీలలో పురపా లక శాఖ కు సంబందించినటువంటి పరిశుభ్రత కార్యక్రమాలు కూడ జరగటం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ చిత్తడి, మురుగు, మురికి నీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతుం డటంతోఅపరిశుభ్రతకు గురై కాలనీ వాసులం రోగాల భారిన పడుతూ ఆసుపత్రుల చుట్టు ప్రదక్షిణాలు చేస్తున్నామన్నారు. సిసీ రోడ్లు, మురుగు కాల్వల వ్యవస్థ, తాగునీటీ సరఫరా, పారిశుధ్య నిర్వహణ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా మన్నారు. విద్యార్థులు పాఠశాలలకు, కాలనీవాసులం కల్వకుర్తి టౌన్ లోకి వెళ్ళాలంటే ఈగుంతల రోడ్డులో అవస్థలు పడుతు న్నామ న్నారు. ఈ గుంతల ప్రయాణంలో తరచూ వాహనా లపై నుంచి కిందపడ్డ సందర్భాలు అనేకమని గుర్తు చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

### పైరవీలు లేకుండా పోలీసు సేవల్ని

# వినియోగించుకోవాలి

## వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భరోసా



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్1(నినాదం):** ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భరోసానిచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్సై, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరిం చుకునేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతివారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఎస్పీ రావుల గిరిధర్ వివరించారు

# ఆశ్రమ పాఠశాలలో ఉద్దిపకము -2 టిఎల్ఎం మేళా

### ప్రారంభించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

### విద్యార్థులు బేసిక్స్ నేర్చుకోవడానికి టిఎల్ఎం ఎంతో ఉపయోగకరం




**దమ్మపేట, సెప్టెంబర్ 1(నినాదం):** మండల పరిధిలోని పార్కలగండి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉద్దిపకము 2 టిఎల్ఎం ప్రదర్శన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ పాల్గొని ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన టిఎంఎల్ మేళాను అయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతులకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉపయోగపడటానికి టిఎల్ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తాయని అయన అన్నారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను ఆయన పరిశీలించారు. దమ్మపేట డివిజన్ పరిధిలోని 7 పే సెంటర్ స్కూల్స్, ఏపీఎస్, జిపిఎస్ మొత్తం 105 పాఠశాలలో పనిచేస్తున్న 147 మంది టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లీష్ సంబంధించిన 1325 చిత్రాలు విద్యార్థులకు బేసిక్స్ సులభమైన పద్ధతిలో అర్థం చేసుకునే విధంగా తయారు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళా యందు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిందని, విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలను నేర్చుకునేందుకు వీలుగా రూపొందించిన అభ్యాసన పద్ధతులు సులభమైన రీతిలో అర్థమయ్యేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మేళాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే కాకుండా నూతన అంశాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకు రావాలంటే అధునాతనమైన ప్రతి అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం మూడు డివిజన్లలో ఇటువంటి మేళాలు నిర్వహించామని, మూడు డివిజన్లో ఉత్తమంగా ఎంపికైన సృజనాత్మక చిత్రాలను ఈ నెల 9వ తారీఖున ఐటీడీఏ లెవెల్లో టిఎల్ఎం మేళ నిర్వహించి ఉత్తమమైన చిత్రాలను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిడి మణెమ్మ, ఏసీఎంవో రమేష్, ఏటిడివో చంద్రమోహన్, ఎంఈఓ లక్ష్మి, పాఠశాల వార్డెన్ శంకర్ వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్న

## రోజుల తరబడి లైన్‌లో నిల్చున్న దొరకని యూరియా

### రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టవా!.. మరిపెడలో 5 గంటల తరబడి ధర్నా



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్):** ప్రజా పాలనలో రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. రోజుల తరబడి యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద గత వారం రోజుల నుండి పడిగాపులు కాసిన రైతులకు యూరియా లభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఐదు గంటల తరబడి ధర్నా చేశారు. రైతుల ధర్నాతో కిలోమీ టర్ మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్పు వస్తుం దని నమ్మి ఓటు వేసిన ప్రభుత్వం గద్దెనెక్కి రైతుల బాధలను పట్టించుకోవడంలేదని రైతన్నలు అగ్రహం వ్యక్తం చేశారు. మట్టినే నమ్ముకుని లాభనష్టాలను భరించుకుంటూ, వ్యవసాయం చేస్తుంటే కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితిలో ప్రభు త్వం, అధికారులు ఉన్నారంటూ మండిపడ్డారు.

రోజు పొద్దున్నే లేచి క్యూలైన్లో నిలిచి యూరియా లేదని వారంరోజుల నుండి జరుగుతుందని తమ బాధను ఎవరికీ చెప్పు కోవాలో తెలియక రోడ్డుపై ధర్నా చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులను ఆదుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అందరూ స్పందించాలను కోరారు. రైతులకు యూరియా అంది స్తామని ఏడిఏ విజయ్‌చంద్ర, మరిపెడ ఏవో వీర సింగ్ రైతులకు హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. సీఐ రాజ్ కుమార్‌గౌడ్ రైతులను శాంతింపేసి కిలోమీటర్ మేర నిలుచున్న వాహనాలను ట్రాఫిక్ క్లియర్ చేశారు..

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, సెప్టెంబర్ 1 (నినాదం ):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## ఎంపీఈఓ నారాయణ



**కల్వకుర్తి, సెప్టెంబర్ 01 (నినాదం) :** గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పించాలని ప్రత్యేక అధికారి ఎంపీఈవో ఎం నారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న బియ్యం నిల్వలను, వంటగదిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ అధికారి సుధీర్ పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ సీజన్లో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా నాణ్యమైన భోజనంతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా చూడాలని ఆదేశించారు.



# ఇక ఏడాదికో సినిమా చేస్తా..

## ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.

NINADAM CINEMA

### ఎన్టీఆర్-ప్రశాంత్

# నీల్ కాంబోలో డ్రాగన్

## హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు.



ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తెలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

### కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు..

'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది. తాజగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. 'కల్కి 2898 ఆడ'లో ప్రభాస్, దీపికా పదుకోనతో పాటు- బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్‌లు కీలక పాత్రల్లో కనిపించారు.

# శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

## జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు



శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట.

గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు- పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ- వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ-వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు- తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.



# విమెన్ పవర్‌ను పురుషులే గుర్తిస్తారు

## తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో గ్లామర్ రోల్స్ నుంచి వైవిధ్యమైన పాత్రల వరకు తనదైన ముద్ర వేసుకున్న నటి తమన్నా భాటియా. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. సాధారణంగా మహిళలు తమ శక్తిని తాము గుర్తించకపోవచ్చని, కానీ జీవితంలో ఉన్న అద్భుతమైన పురుషుడు దాన్ని ప్రతిబింబంగా చూపిస్తారని ఆమె భావన వ్యక్తం చేసింది. తన జీవితంలో అలాంటి వ్యక్తులు ఉన్నారని ఆమె చెప్పిన తీరు, స్పష్టంగా నటుడు విజయ్ వర్మ గురించి అని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ వర్మ తన జీవితంలోకి వచ్చాక తమన్నా నిజంగానే ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా కనిపించింది. అయితే తర్వాత వారి కెరీర్ ప్రెజర్ కారణంగా విభేదాలు వచ్చి విడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ జంట ఒకరిపై ఒకరు నెగెటివ్‌గా మాట్లాడకుండా, పరస్పర గౌరవంతో సంబంధాన్ని ముగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తమన్నా వ్యాఖ్యల్లో అర్థం చేసుకునే స్వభావం ఇప్పుడు మహిళలకు ఒక ప్రేరణ గా మారుతోంది. సాధారణంగా బ్రేకప్‌ల తర్వాత, మీడియా ఎదుట ఏ జంట అయిన అగౌరవంగా మాట్లాడతారు.. కానీ తమన్నా తన భావాలను చెప్పిన తీరు మెచ్చుకోదగినయి. మొత్తానికి, ఈ వ్యాఖ్యలు తమన్నా వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా, ఆమె లోని మ్యాచ్యూరిటీ- ని కూడా హైలైట్ చేశాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787